తీన్మార్
తెలుగు దినపత్రిక

# జవాబుదారీతనం లోపమే కారణం

దేశం ఆధునికంగా పరుగులు పెడుతుందని, అందమైన రహదారులు, పెద్ద భవంతులతో ఆకర్షణీయంగా కన్పిస్తున్నా పంటి కింద బాధను దిగమింగుతూ పస్తులు వుంటున్న కుటుంబాలు దేశంలో అనేకం వున్నాయి. పేదరికంలో మన దేశం మరింత దిగజారి సామాన్యుడు ఒక పూట భోజనం చేయలేని దుస్థితి దాపురించింది. దేశంలో అనేక సంస్కరణలు తీసుకొస్తున్నప్పటికీ ఏ ఒక్కటీ పేదోడి ఆకలిని తీర్చడం లేదు.కోట్లలో బ్యాంకు రుణాలను మాఫీ చేసే ప్రభుత్వాలు పేదోడి ఆకలి కడుపును నింపలేకపోతుంది. ఫలితంగా ఎంతో భవిష్యత్తు వున్నా చేసేదేమీ లేక రోజు కూలీలుగా మారే పరిస్థితి కలుగుతున్నది. అత్యాశపరులకు అండగా నిలవడమే ప్రధానంగా అవినీతికి మూలం అవుతున్నది. ప్రభుత్వాల చేత పనులు చేయించుకోవడం ప్రజల హక్కు, కానీ ప్రస్తుత పరిస్థితుల్లో ఆ అవకాశం లేకుండా పోయింది. కనీసం పేదల ఆవేదనను అర్థం చేసుకోవడం కాదు కదా వినడానికీ పాలకులకు ఓపిక లేకుండా పోయింది. ఆ నిర్లక్ష్యమే అవినీతి పెరిగిపోవడానికి కారణం అవుతున్నది. ఫలితంగా దేశంలో రోజు రోజుకు పేదరికం మరింత పెరిగిపోతున్నది. దీనంతటికీ కారణం రాజకీయ వ్యవస్థ అని చెప్పక తప్పదు. రాజకీయ వ్యవస్థలో మార్పు రాకుండా అవినీతి అంతం కావడం అనేది అంత సులువు కాదు. తాత్కాలిక ప్రయోజనాల కోసం ప్రజల్లో తీవ్రమైన ఆశలు కల్పిస్తూ రాజకీయ హోదాను అనుభవిస్తున్నారు. అవినీతి అనేది ఒక అంటువ్యాధి వంటిది. ఒకరి నుండి ఒకరికి వ్యాధి పాకినట్టు, అవినీతి అనేది కూడా ఒకరి నుండి ఒకరికి పాకుతుంది. అంటువ్యాధి ఆరోగ్యానికి హాని చేసినట్టు, అవినీతి కూడా సామాజిక అభివృద్ధికి అడ్డుపడుతున్నది. అలా అనడానికి అసలు అవినీతి అంటే నీతి తప్పి ప్రవర్తించడం అంటారు. 75 ఏళ్ల స్వాతంత్ర్య భారత దేశంలో అవినీతిని మాత్రం రూపుమాపలేక పోతున్నాం. భారత దేశం వివిధ రంగాల్లో ప్రపంచ దేశాల సరసన ఆధునికంగా రాణించగలుగుతున్నప్పటికీ లంచం అనే మహమ్మారి క్యాన్సర్ కంటే ప్రమాదకరంగా మారి సమాజాన్ని పట్టి పీడిస్తుంది.

ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండి ప్రజలకు నిస్వార్థ సేవ చేయాల్సిన వివిధ రంగాల ఉద్యోగ వర్గం బల్ల కింద నుంచి చేయి చాచడం మాత్రం ఆగడం లేదు. ప్రధానంగా ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ అధికారుల వద్దకు వెళ్లాలంటేనే సామాన్య ప్రజలు జంకాల్సిన పరిస్థితి ఏర్పడింది. అటెండర్ స్థాయి నుంచి మొదలుకొని ఉన్నత స్థాయి ఉద్యోగుల వరకు లంచానికి అలవాటు పడి సామాన్య ప్రజలను వంచనకు గురి చేస్తున్నారు. ఆ నయ వంచన వల్లే భారత దేశంలో నిజమైన ప్రతిభ బయటకు రాకపోవడం కారణంగా చెప్పవచ్చు. దేశ వ్యాప్తంగా లంచం అనే మహమ్మారి భారీనపడిన వారెందరో గుణాత్మకతను చంపుకొని సమాజానికి తన వృత్తి ద్వారా సేవలందించాల్సిన వారు అక్రమ సంపాదనకు అలవాటు పడడం, ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్తే లంచం లేనేదే పని జరగదనే విధంగా ప్రజల్లో దొడ్డి దారిని వారి మెదళ్లో నిండా నింపారు. ప్రజలు సైతం సహనాన్ని కోల్పోయి తమ అత్యుత్సాహం వల్ల పని జరిగితే చాలు అన్నట్లుగా లంచం ఇవ్వడానికి సిద్ధపడుతున్నారు. అవినీతి అంతం చేయడానికి ఎన్ని రకాలుగా ప్రయత్నించినప్పటికీ అది వేళ్ళూనుకు పోయింది. చిన్న ఉద్యోగుల నుంచి కలెక్టర్ హోదా అనుభవించిన వారు సైతం లంచాలకు నీతిని అమ్మేసి అవినీతిని గెలిపిస్తున్నారు. గతంలో రంగారెడ్డి జిల్లాలో తహసీల్దార్‌పై పెట్రోల్ పోసిన చంపిన ఉదంతం, మెదక్ జిల్లా అదనపు కలెక్టర్‌గా పని చేసిన ఓ వ్యక్తి కోటికి పైగా లంచంతో రెడ్‌హ్యాండెడ్‌గా గతంలో దొరికిపోయారు. ఇవేకాకుండా అనేక మంది వివిధ స్థాయిలోని ఉద్యోగులు లంచావతారాలెత్తి కోట్లకు పడగలేస్తున్నారు. అవినీతి కారణంగా పేదల జీవన ప్రమాణాలు మరింతగా దిగజారుతున్నాయి. దారిద్ర్యం, వివిధ రంగాల్లో అస్థిరత పెరిగిపోతాయి. అంతిమంగా అది మౌలిక వసతుల వైఫల్యానికి, రాజ్య వైఫల్యానికీ దారి తీస్తుంది. ప్రభుత్వాలు, ప్రైవేటు సంస్థలు, ఎన్‌జిఒలు, మీడియా, వ్యక్తులు కలసికట్టుగా అవినీతి వ్యతిరేక ఉద్యమంలో పాలు పంచుకోవాల్సి ఉంది. అవినీతి వల్ల మానవ హక్కుల ఉల్లంఘనలు, మార్కెట్ అనిశ్చితి, జీవన ప్రమాణాల నాణ్యంలో క్షీణత లాంటివి చోటు చేసుకుంటాయి. వ్యవస్థీకృత నేరాలు పెరిగిపోతాయి. కోర్టుల్లో ప్రజాప్రయోజన వ్యాజ్యాలు దాఖలు చేయడం, హక్కుల కమిషన్లను ఆశ్రయించడం, ఇంటర్‌నెట్, టివి, ప్రింట్ మీడియాను ఆశ్రయించడం, సమాచార హక్కు చట్టం కింద సమాచారం కోరడం వంటి వాటి ద్వారా అవినీతిని కొంతమేరకైనా తగ్గించవచ్చు. యాంటీ కరెప్షన్ సంస్థలు ఏర్పాటు చేయడం, రాజకీయ పార్టీలకు నిధులు అందించడంలో, పాలనా వ్యవహారాల్లో పారదర్శకత పెంచడం, ప్రతిభ, సామర్థ్యం లాంటి అంశాల కారణంగా నియామకాలు, ప్రమోషన్లు చేపట్టడం లాంటి చర్యలు తీసుకోవాలని ఈ రంగంలో నిపుణులు సూచిస్తున్నారు. అనుమానాస్పద లావాదేవీలను గుర్తించడం, వివిధ దేశాలు పరస్పరం సహకరించుకోవడం, అన్ని రంగాల్లో అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం లాంటి వాటి ద్వారా అవినీతిని కొంత మేరకు తగ్గించవచ్చు. ఎన్నికల్లో రాజకీయ వ్యవస్థల అవినీతి తొలగించేందుకు సంస్కరణలు చేపట్టాలి. ప్రతీ కార్యాలయంలో సేవల వివరాలు అవి పొందే విధివిధానాలు ఏ పని, ఎన్ని రోజుల్లో చేస్తారో వివరించే ఫిజికల్ చార్టర్‌లు చాలా శాఖల్లో ప్రకటించారు. వీటిని సక్రమంగా అమలు జరిగేలా కార్యాచరణ ఉండాలి. పారదర్శకత కోసం సమాచార హక్కు చట్టం ద్వారా పూర్తి సమాచారం ప్రజలకు తెలుసుకునే వీలు కలిగింది. దీన్ని సక్రమంగా వినియోగించుకుంటే అవినీతి దూరమవుతుంది. కేంద్రీకృత పాలన అవినీతికి మూలమైంది. దీనికి విరుగుడుగా అధికార వికేంద్రీకరణ జరగాల్సి వుంది. జవాబుదారీతనంతో స్థానిక ప్రభుత్వాలు సాధించాలి. మన దేశాన్ని మనమే రక్షించుకునే దిశగా ప్రతి ఒక్కరూ అవినీతికి వ్యతిరేకంగా ప్రతినబూనాల్సిన అవసరం ఎంతైనా వుంది. అవినీతి వ్యతిరేక ఉద్యమం నిరంతరం కొనసాగాలి. దీనికి నిజాయితీ కలిగిన పటిష్టవంతమైన రాజకీయ నాయకత్వం అవసరం. చురుకైన పౌర సమాజం అంతకంటే అవసరం. ప్రభుత్వోద్యోగుల నియామకాలు, బదిలీ, పదోన్నతి, క్రమశిక్షణా చర్యలు వంటి అంశాలను స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన సివిల్ సర్వీస్ బోర్డ్ లాంటి వ్యవస్థకు అప్పగించాలి. రాజకీయ జోక్యాన్ని పూర్తిగా తొలగించాలి. అవినీతి నిర్మూలనకు ప్రతి పౌరుడు కృషి చేస్తే గానీ సాధ్యం కాదు.

# రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపిస్తాం

- మహిళలందరి కళ్ళల్లో చిరునవ్వుచూస్తున్నాం
- రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య సహాయం పరిమితి పది లక్షలకు పెంపు
- పేద కుటుంబాలకు మేలు
- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి
- మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభం
- మహిళా ప్రయాణికులతో కలిసి ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన కలెక్టర్





రాజన్న సిరిసిల్లా ప్రతినిధి, డిసెంబర్ 09(తీన్మార్ న్యూస్): హైదరాబాద్ లో సిఎం శ్రీ రేవంత్ రెడ్డి మహాలక్ష్మి, చేయూత పథకాలకు ప్రారంభించిన అనంతరం రాజన్న సిరిసిల్ల జిల్లాలో
మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యానికి నిర్దేశించిన మహాలక్ష్మి పథకాన్ని సిరిసిల్లలో డా.బి ఆర్ అంబేద్కర్ కూడలి లో, ఆరోగ్య శ్రీ పరిమితిని రూ. 10 లక్షలకు పెంచే చేయూత పథకాన్ని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లోహాశనివారం కలెక్టర్ అనురాగ్ జయంతి లాంఛనంగా ప్రారంభించారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం జీరో చార్జ్ టికెట్‌ను, ఆరోగ్య శ్రీ లోగో, పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రాజీవ్ ఆరోగ్యశ్రీ ఎంపానల్డ్ ఆసుపత్రుల్లో రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య సహాయం పరిమితి పెంపు అమలులోకి వస్తుందన్నారు.హాఆరోగ్యశ్రీ కింద ఒక ఫ్యామిలీకి రూ.10 లక్షల వరకు వైద్య సహాయం అందించడానికి ప్రభుత్వం తీసుకున్న ఇంపార్టెంట్ స్టెప్ తో ఆరోగ్యశ్రీ ఎంపానల్డ్ ఆసుపత్రుల్లో రూ.10 లక్షల వరకు చికిత్సలు ఉచితంగా లభిస్తాయని చెప్పారు. ఈ రోజు సంతోషకరమైన రోజని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ పథకం కింద రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 1,73,974 పేద కుటుంబాలకు లబ్ధి చేకూరనుందన్నారు. మహిళలకు పల్లె వెలుగు, ఎక్స్ప్రెస్ ఆర్టీసీ బస్సులలో ఉచితహా ప్రయాణ సౌకర్యానికి నిర్దేశించిన మహాలక్ష్మి పథకం మంచి పథకమని, మహిళా సాధికారిత దోహదం చేస్తుందన్నారు. ముఖ్యంగా పేద మహిళలకు ప్రయాణ ఆర్థిక భారం తగ్గుతుందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతిహా మహిళా ప్రయాణికులతో కలిసి ఆర్టీసీ బస్సులో అంబేద్కర్ కూడలి నుండి రగుడు వరకు బస్సులో ప్రయాణించారు.

మహిళలు బస్సుల్లో ఉచితంగా ప్రయాణించాలంటే. తెలంగాణకు చెందిన మహిళ అయి ఉండాలి. స్థానికత ధ్రువీకరణ కోసం గుర్తింపు కార్డులు ఆధార్, ఓటరు కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ వంటి కార్డులు ప్రయాణ సమయంలో కండక్టర్లకు చూపించాలి. అన్ని వయసుల మహిళలు, ట్రాన్స్ జెండర్లు ఈ సదుపాయం వాడుకోవచ్చు. తెలంగాణ సరిహద్దు లోపల ఎక్కడైనా ఉచితంగా ప్రయాణించొచ్చు.

పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సులతో పాటు, హైదరాబాద్‌లో నడిచే సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించొచ్చు. బయటి రాష్ట్రాలకు వెళ్లే పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో తెలంగాణ సరిహద్దు వరకే ఉచితంగా వెళ్లగలరు, తరువాత టికెట్ కొనాలి. ప్రయాణంలో కిలోమీటర్ల పరిధిపై ఎలాంటి పరిమితులు లేవు. ప్రయాణించే ప్రతీ మహిళకు 'జీరో టికెట్' ఇస్తారు. మహిళలు ప్రయాణించిన దూరాన్ని బట్టి ఆ మొత్తం ఛార్జీని ప్రభుత్వం టీఎస్‌ఆర్టీసీకి చెల్లిస్తుంది. ఈ పథకం కింద మహిళలకు త్వరలో ప్రభుత్వం 'మహాలక్ష్మి స్మార్ట్ కార్డ్' అందించనుంది. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, నియోజకవర్గ ఇంచార్జ్ కె కె మహేందర్ రెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ కనమేని చక్రధర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి, జిల్లా రవాణా అధికారి కొండల్ రావు, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ.సుమన్ మోహన్ రావు, జిల్లా ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మురళీధర్ రావు, జిల్లా ఆస్పత్రి ఆర్ఎంవో సిహెచ్ సంతోష్, జిల్లా ఆరోగ్యశ్రీ టీం లీడర్ తిరుపతి, సిరిసిల్ల డిపో మేనేజర్ ఎన్.మనోహర్, ట్రాఫిక్ ఇంచార్జి ఎల్.సారయ్య, మెకానికల్ ఇంచార్జి ఎకె.ఖాన్, ప్రోగ్రాం ఆఫీసర్స్, డాక్టర్స్, పారామెడికల్ సిబ్బంది,హా నర్సింగ్ స్టూడెంట్స్, ఆర్టీసీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

- పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యక్రమం



నేరేడుచర్ల, డిసెంబర్ 09(తీన్మార్ న్యూస్): నేరేడుచర్ల పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోనియా గాంధీ పుట్టిన రోజు ఘనంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్ రణపంగు నాగయ్య పుట్టినరోజు కేక్ కట్ చేసి సోనియాగాంధీ పుట్టినరోజులు వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు రాచకొండ అజయ్, పాల్వాయి కృష్ణమూర్తి, కొణతం రాంరెడ్డి, గజ్జల కోటేశ్వరరావు, పాండు నాయక్, ఆకారపు వెంకటేశ్వర్లు, సైదానాయక్, మచ్చ శ్రీనివాస్, మహ్మద్ కలీం, జాఫర్ జానిమియ, మిరియాల నాగరాజు, గోపి, సాయికుమార్, కొప్పుల శ్రీను, రంజాన్ షేక్ జానీ, చిలక రాజు, జానయ్య, కృష్ణా, ప్రతాప్, శేఖర్, చారగుండ్ల వెంకటేశ్వర్లు, ఇంజమూరి శ్రీకాంత్, జనార్దన్ రెడ్డి, పేర్వాల రంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



ఆలేరు, డిసెంబర్ 09(తీన్మార్ న్యూస్): దశాబ్దాల తెలంగాణ కలను సాకారం చేసిన తెలంగాణ ప్రధాత సోనియాగాంధీ జన్మదిన వేడుకలను శనివారం ఇందిరా కాంగ్రెస్ భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కొండరాజ్ వెంకటేశ్వర రాజ్, ఆలేరు పట్టణ అధ్యక్షులు ఎంఏ ఎజాజ్, తూర్పు గూడెం సర్పంచ్ వంగాల శ్రీశైలం, కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సోనియా గాంధీ జన్మదినం ప్రజలకు పండుగ

- తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం
- హస్తం పార్టీ బలోపేతనికి ఆ భగవంతుడు బలం చేకూర్చాలి
- సంక్షేమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి సారథ్యం
- ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు
- కాంగ్రెస్ పార్టీ నాయకులు అంజాద్ అలీ



దేవరకద్ర ప్రతినిధి, డిసెంబర్ 09(తీన్మార్ న్యూస్): సోనియా గాంధీ జన్మదినం అంటే రాష్ట్ర ప్రజలకు పండుగ, తెలంగాణలో ప్రజాప్రభుత్వం ఏర్పాటైందని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ నెరవేస్తుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు అంజాద్ అలీ అన్నారు. ఈ మేరకు వనపర్తి జిల్లా మదనాపురం మండలంలోని రామన్ పాడ్ వివిధ గ్రామలలో సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉక్కు సంకల్పంతో 60 ఏళ్ల ఆకాంక్షను సోనియాగాంధీ సాకారం చేశారని కోరారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. సోనియా గాంధీ ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. హస్తం పార్టీ బలోపేతం కోసం ఆ భగవంతుడు ఆమెకు మరింత బలం చేకూర్చాలని కోరుకున్నారు. సంక్షేమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాకారం చేసిన సోనియా గాంధీకి రుణపడి ఉంటామని, ప్రజాసంక్షేమమే లక్ష్యంగా పని చేస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వంలో ఉన్న అన్ని బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించాలి

- ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బొర్ర రమేష్ (టిల్లు)



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 09 (తీన్మార్ న్యూన్): తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలల్లో ఆర్టీసీ బస్సులలో ప్రయాణం చేసే మహిళలకు ప్రభుత్వంలో ఉన్నటువంటి అన్ని బస్సులకు కాకుండా కొన్ని బస్సులకే ఇవ్వడం చాలా దురదృష్టకరమని ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బొర్ర రమేష్ అన్నారు. మహిళలు బస్ స్టాప్ కు వెళ్లి బస్ స్టాప్ లో వచ్చే ప్రతి బస్సుకి తెలంగాణ రాష్ట్ర మహిళలకు బస్ టికెట్ ఫ్రీగా ఉండాలని డిమాండ్ చేశారు. చెయ్యనిచో ఇబ్రహీంపట్నం డిపో ముందు ధర్నా నిర్వహిస్తామని అన్నారు.

# తెలంగాణ చారిత్రాత్మకమైన రోజు సోనియా జన్మదినం

- ప్రజల గుండెల్లో తెలంగాణ తల్లిగా సోనియమ్మ
- మార్పు కోసం రాష్ట్ర ప్రజలు అద్భుత తీర్పు
- ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు
- మండల వ్యాప్తంగా కేక్ కట్ చేసి పాలాభిషేకలు
- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగన్న





దేవరకద్ర ప్రతినిధి, డిసెంబర్ 09(తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రానికి చారిత్రాత్మకమైన రోజు సోనియా గాంధీ జన్మదినం అని తెలంగాణలో ప్రజాప్రభుత్వం ఏర్పాటైందని, సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలన్నీ నెరవేస్తారని, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగన్న అన్నారు. శనివారంనాడు వనపర్తి జిల్లా, మదనాపురం మండలం కేంద్రంలో మరియు వివిధ గ్రామల వ్యాప్తంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి పాలాభిషేకలు చేసి ఘనంగా నిర్వహించి ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్పు కోసం రాష్ట్ర ప్రజలు అద్భుత తీర్పు ఇచ్చారని కోరారు. ప్రతి హామీ సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తారని తెలిపారు. రాష్ట్ర సంపద, వనరులను ప్రజలకు పంచడానికే ప్రజా ప్రభుత్వ ఏర్పడిందని పేర్కొన్నారు. చరిత్ర ఉన్నంత వరకు తెలంగాణ తల్లిగా సోనియమ్మ ఇక్కడ ప్రజల గుండెల్లో ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వడ్డే కృష్ణ, జగదీష్, అంజాద్ అలీ, రాఘవేందర్, తీర్మాలయాపల్లి పోతురాజు రాములు, మహాదేవ్ గౌడ్, రామకృష్ణ, మహేష్, కోటేష్, రవి హొటల్, సత్య శిలా రెడ్డి, మనివర్ధన్ రెడ్డి, శేఖర్ రెడ్డి, బాలస్వామి, బాబు, శ్రీధర్ రెడ్డి, రంగన్న, మేస్త్రి హాసన్, నాగరాజు గౌడ్, చందు, మన్యంకొండ వెంకటేష్, కృష్ణయ్య, రాములు, వెంకటయ్య, సాయిలు, మరియు వివిధ గ్రామల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బీర్ల ఐలయ్యను సన్మానించిన మేడిశెట్టి సురేష్



రాజాపేట, డిసెంబర్ 09(తీన్మార్ న్యూస్): ఆలేరు ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ బీర్ల ఐలయ్య రికార్డ్ స్థాయిలో మెజారిటీతో గెలుపొంది శనివారం ప్రమాణ స్వీకారోత్సవానికి బయలు దేరుతున్న సందర్భంగా రాజాపేటకు చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు మేడిశెట్టి సురేష్ ఘనంగా సత్కరించారు. యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహా స్వామి వారి అభిషేక లడ్డు ప్రసాదం అందజేశారు. బీర్ల ఐలయ్య కుటుంబం పేరున అష్టోత్తర పూజలు నిర్వహించారు.

# కార్యకర్తల త్యాగం కష్టంతోనే కాంగ్రెస్ కి అధికారం

- ప్రజల దీవెనలతో సోనియమ్మ ఆయురారోగ్యాలతో జీవించాలి
- జన్మదినం రోజునే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం
- రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు ఉచితంగా రూ.10 లక్షల వైద్య సౌకర్యం
- కాంగ్రెస్ పార్టీ గెలుపుతో ప్రజలంతా సంతోషం
- తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం
- సోనియా గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు
- కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో కలిసి పాలాభిషేకం
- దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి.మధుసూధన్ రెడ్డి





దేవరకద్ర ప్రతినిధి, డిసెంబర్ 09(తీన్మార్ న్యూస్): కార్యకర్తల త్యాగం, కష్టంతోనే తెలంగాణలో అధికారంలోకి వచ్చామని, ప్రజల దీవెనలతో తల్లి సోనియమ్మ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి.మధుసూధన్ రెడ్డి ఆకాంక్షించారు. మహబూబ్నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం భూత్పూర్ మున్సిపాలిటీ కేంద్రంలో తెలంగాణ తల్లి సోనియా గాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొని సోనియా గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాలాభిషేకం నిర్వహించిన దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి. మధుసూధన్ రెడ్డి(జిఎంఆర్) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ సోనియా గాంధీ జన్మదినం రోజునే తెలంగాణ రాష్ట్రంలోని ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు ఉచితంగా రూ.10 లక్షల వైద్య సౌకర్యం కల్పించడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపుతో ప్రజలంతా సంతోషంగా ఉన్నారని అన్నారు. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని, ప్రజామోద్యమైన జనరంజక పాలన కొనసాగుతుందన్నారు. అవినీతి అక్రమాలకు తావులేకుండా ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. తెలంగాణ ఇచ్చిన నిజమైన తెలంగాణ తల్లి సోనియా గాంధీ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



పెబ్బేరు, డిసెంబర్ 09(తీన్మార్ న్యూస్): తెలంగాణ ఇచ్చిన దేవత సోనియా గాంధీ అని వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు మండల అధ్యక్షుడు విజయవర్ధన్ రెడ్డి అన్నారు. పెబ్బేరు మున్సిపాలిటీలోని సుభాస్ చంద్రబోస్ చౌరస్తాలో కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ప్రజారంజక పాలననే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వేళ ఇచ్చిన హామీలైన 6 గ్యారెంటీల్లో రెండు గ్యారెంటీలను ప్రభుత్వం కొలువుదీరిన రెండు రోజుల్లోనే అమలుకు శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు. ఇందిరమ్మ రాజ్య స్థాపనకు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టిన ప్రజలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సాగర్, కౌన్సిలర్ అశ్విని సత్యనారాయణ, పెబ్బేర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాయి గౌడ్, పాతపాలి సర్పంచ్ రవీందర్ నాయుడు, మాజీ ఎంపిటిసి మన్యం, జగదీశ్ రెడ్డి, నరసింహ్మానాయుడు, ఏల్లస్వామి యాదవ్, గుండ్రాతి నరసింహ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# పాలకవీడులో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



పాలకవీడు, డిసెంబర్ 09(తీన్మార్ న్యూస్): పాలకవీడు మండల కేంద్రం లో ఏఐసిసి నాయకురాలు సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో మాజీ ప్రధానులు ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ ల విగ్రహాలకు పూలమాలలు వేసి కేకే కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఎంపిపి భూక్యా గోపాల్ నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు ఎన్.వి సుబ్బారావు లు మాట్లాడారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన కుటుంబం తరపున దేశ సేవ చేస్తున్న గొప్ప మహనీయులు సోనియా అని, తెలంగాణ లో ఎంతోమంది తల్లుల కడుపుకోత చూడలేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసిన తెలంగాణ దేవత అని, 2023 ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు అధికారం ను సోనియా గాంధీకి జన్మదిన కానుకగా అందించిన రాష్ట్ర ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. సోనియా గాంధీ ఆయురారోగ్యాలతో పదికాలాలపాటు చల్లగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు బైరెడ్డి జితేందర్ రెడ్డి, సైదా నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సప్పిడి నాగిరెడ్డి, ఎంపిటిసిల ఫోరమ్ మండల అధ్యక్షులు మీసాల ఉపేందర్, సర్పంచ్ నరసింహ, నాయకులు బెల్లంకొండ నరసింహారావు, మునగాల భాస్కర్ రెడ్డి, బాల సైదా, బుదిగె సైదులు, శ్రీకాంత్, సందీప్, శేషిరెడ్డి, శేషు, నాగరాజు, నాగయ్య, ప్రేమ్ కుమార్, వల్లభరెడ్డి, నాగుల మీరా, బుచ్చయ్య, సుబ్బు గౌడ్, రమేష్, వెంకట్ రెడ్డి, సైదిరెడ్డి, రాజేష్, సైదులు, శ్రీను, అరోను, అజయ్, సైధా, కిషన్, రవి, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రాజాపేట లో ఘనంగా సోనియా జన్మదిన వేడుకలు

- కేకు కట్ చేసి ఆసుపత్రిలో పండ్ల పంపిణీ చేసిన కాంగ్రెస్ శ్రేణులు



రాజాపేట, డిసెంబర్ 09(తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు శనివారం రాజాపేట లో ఘనంగా నిర్వహించారు. ఇందిరాగాంధీ విగ్రహం ముందు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీకి రుణపడి ఉన్నామని, ఆమె కలలు కన్నా తెలంగాణ ఆవిష్కరణ కోసం అందరూ భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచి ఆడేపు ఈశ్వరమ్మ శ్రీశైలం, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాలే సుమలత, ఇతర మహిళలు, కాంగ్రెస్ సీనియర్లు కేకు కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం రాజాపేట లోని ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ చేశారు. నినాదాలు చేస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు. "సీఎం రేవంత్ రెడ్డి జిందాబాద్"," సోనియా గాంధీ నాయకత్వం వర్ధిల్లాలి", "ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య జిందాబాద్" అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు గౌటే లక్ష్మణ్, నమిల కేదారి, వార్డు సభ్యురాలు ఉమా, సిల్వేరు బాలరాజు గౌడ్, మేడిశెట్టి సురేందర్, ఐరెని నవీన్ కుమార్, నాగిర్తి రాజిరెడ్డి, అంకతి బాలయ్య, మసిరెడ్డి సురేందర్ రెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు రంజి నాయక్, విఠల్ నాయక్, అకిరెడ్డి రమేష్, నర్సెట్టి కనకయ్య, వైరాగ్యం చంద్రశేఖర్, గుర్రం శ్రవణ్ కుమార్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఇచ్చిన దేవత సోనియా గాంధీ

- ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు
- కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ మహాదేవ గౌడ్



దేవరకద్ర ప్రతినిధి, డిసెంబర్ 09(తీన్మార్ న్యూస్): తెలంగాణ ఇచ్చిన దేవత సోనియా గాంధీ అని కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ మహాదేవ గౌడ్ అన్నారు. వనపర్తి జిల్లా దేవరకద్ర నియోజకవర్గం మదనాపురం మండలం, దుప్పల్లి గ్రామంలో తెలంగాణ తల్లి సోనియాగాంధీ జన్మదిన సందర్భంగా కేక్ కటింగ్ తో శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో దుప్పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శేఖర్, పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ మహాదేవ గౌడ్, గొల్ల రాజు, చీర్ల లక్ష్మన్న, చక్రం రెడ్డి, సుదర్శన్ రెడ్డి, నరసింహ, లక్ష్మీ కాంత్ రెడ్డి లు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకు తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లిన ఉచితంగా బస్సు ప్రయాణం ఆరోగ్య భీమా 10 లక్షలు అమలు చేశారని అన్నారు. కావున తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అయిన తర్వాత కాంగ్రెస్ పార్టీ పథకాలు వడివడిగా అమలు అవుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో ఎండి నజీర్, కే రాములు, వెంకటన్న పురేందర్, మహేందర్, శేఖర్, రాములు, చాంద్ పాషా, రాజు, చిన్నారెడ్డి, నరేందర్ గౌడ్, గడ్డం గోపాల్, అనంతరాములు గౌడ్, మైబు రెడ్డి, రాములు, డీజే మహేందర్, యోగేందర్, ఖజమా, వెంకటన్న, మనోజ్, విజయ్, విమల్, రవికుమార్ రెడ్డి, వెంకటేష్ నాయక్, ఖజారాం, కురుమూర్తి, రఘు, మధు, మహేష్ రెడ్డి , బుచ్చిరెడ్డి, అంజి, ఆంజనేయులు, చంద్రన్న, మహేందర్, మేస్త్రి అంజి, ప్రణయ్ కుమార్, గొల్ల సత్తన్న, సత్తన్న, సోమన్న, మాసన్న, గొల్ల మాసన్న, కురుమన్న, సామెల్, తదితరులు పాల్గొన్నారు.

# 60 ఏళ్ల ఆకాంక్ష ఫలించిన దివ్య దినం

- కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నది
- కొత్తకోటలో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు
- కాంగ్రెస్ పార్టీ నాయకులు వేముల శ్రీనివాస్ రెడ్డి



దేవరకద్ర ప్రతినిధి, డిసెంబర్ 09(తీన్మార్ న్యూస్): 60 ఏళ్ల ఆకాంక్ష ఫలించిన దివ్య దినం రాష్ట్రమిచ్చిన తెలంగాణ తల్లి సోనియా గాంధీ జన్మదిన వేడుకలను కొత్తకోట పట్టణ చౌరస్తాలో శనివారం పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా జన్మదినం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు వేముల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దశాబ్దాల తెలంగాణ కలను సాకారం చేసిన అమృతమూర్తి తెలంగాణ ప్రదాత తెలంగాణ తల్లి సోనియమ్మకు కొత్తకోట కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజల తరపున హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు. సోనియా గాంధీ పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీల అమలులో భాగంగా ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మరియు కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రఘునాథపురంలో ఉచిత వైద్య శిబిరం



రాజాపేట, డిసెంబర్ 09(తీన్మార్ న్యూస్): రాజపేట మండలం, రఘునాథపురం గ్రామంలో శనివారం సోనియాగాంధీ 78 వ, జన్మదినం పురస్కరించుకొని రఘునాథపురం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఉచిత మెడికల్ క్యాంపును గ్రామ సర్పంచ్ గాడి పల్లి శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో మల్లారెడ్డి నారాయణ ఆసుపత్రి ఎండి, చైర్మన్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఈ ఉచిత మెడికల్ క్యాంపు ను నిర్వహించారు. ఈ ఉచిత మెడికల్ క్యాంపులో 300 మందికి పైగా పాల్గొన్నారు. క్యాంపులో ఉచిత బీపీ, షుగర్, పరీక్షలు చేసి ఆ తరవాత వారికి సంబంధించిన మోకాళ్ళనొప్పులకు, నడుము నొప్పులు,దగ్గు, దమ్ము, జ్వరం, నడుము నొప్పి, ఆయాసం, తలనొప్పి, ఆకలి లేకపోవడం,సర్ది, దురద, బలానికి మందులు, చిన్నపిల్లలకి రక్తం తక్కువగా ఉన్న వారికి మందులు ఇంకా ఇతర మందులు కూడా ఉచితంగా అందజేశారు. ఇంకా ఎవరికైనా ఏమైనా రక్త పరీక్షలు, ఎక్స్రేలు, స్కానింగ్ లు, బలానికి మందుల, సి.టి. మెదడు, మోకాళ్ళకు, నడుముకి ఎంఆర్ఐ. స్కానింగ్ లు, ఆపరేషన్ లు ఉన్న వారిని ఎంపిక చేసి ఆసుపత్రికి రెండు రోజుల్లో తీసుకెళ్ళి ఉచితంగానే వారికి చికిత్స చేస్తారని, డాక్టర్ల క్యాంప్ బృందం వారు తెలిపారు. క్యాంపు నిర్వహకులకు రఘునాథపురం గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గాడిపెల్లి శ్రవణ్ కుమార్, ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్య గౌడ్, బింగి రమేష్, బత్తెం బాలరాజ్, సామల భాస్కర్, గుర్రం సిద్ది రాములు, కటకం గణేష్, బల్ల యాదేశ్, డొంకిన భాస్కర్, రచ్చ నర్సింలు, గ్రామ ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దకాపర్తిలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

- నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



చిట్యాల, డిసెంబర్ 09(తీన్మార్ న్యూస్): మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు శనివారం నాడు గ్రామశాఖ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోనియా గాంధీ జన్మదినం అంటే ఒక ప్రజలకి పండుగ అని, తెలంగాణ లో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అయిందని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేరుస్తుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీకి రుణపడి ఉన్నామని, ఆమె చూడాలనుకున్న తెలంగాణ అభివృద్ధిలో అందరం భాగస్వామ్యులు అవుతామన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు కందిమల్ల శిశుపాల్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ కాటం వెంకటేశం, గ్రామశాఖ అధ్యక్షులు నీలకంఠం లింగస్వామి, నూతి సత్యశ్రీ, ఎదుళ్ల అజిత్ రెడ్డి, గంట్ల రవీందర్ రెడ్డి, పోట్లపల్లి రవీందర్, నాగేష్, రాజు, లవకుమార్, సైదులు, బిక్షం, శ్రీను, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

- నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఆదేశానుసారం వేడుకలు
- నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



రామన్నపేట, డిసెంబర్ 09(తీన్మార్ న్యూస్): మండల కేంద్రంలోని మెయిన్ రోడ్ పై మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు పట్టణ ఏరియా ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేసి, కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో టిపీసీసీ మాజీ కార్యదర్శి గోదాసు పృథ్వీ రాజ్, మండల కాంగ్రెస్ నాయకులు ఎండీ. అక్రమ్,



నాసర్, సాల్వేరు లింగం, వార్డు సభ్యులు గొలుసుల ప్రసాద్, కొమ్ముశేఖర్, కోట సుధాకర్, ఆముద లక్ష్మణ్, భూపతి నర్సింహా, ఖరీం, గురుకు శివ, ఉదయ్, షబ్బీర్, పల్లపు రవి, గుంటోజు సైదాచారి, జవ్వాజి శ్రీకాంత్, గోదాస్ సాయి, లవణం సాయి, సింగరాజు యశ్వంత్, లవణం కృష్ణ, అజర్, బర్ల స్వామి, శివరాంజన్, రిజ్వాన్, అరుణ్, ఆరిఫ్, ప్రవీణ్, సబ్బురాజు, ధరమానందం స్వామి, గోవర్ధన్, చెరుకు అనిల్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



# సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలు

యాచారం, డిసెంబర్ 09(తీన్మార్ న్యూస్): ఏఐసీసీ అగ్ర నాయకురాలు తెలంగాణ తల్లి సోనియాగాంధీ పుట్టినరోజు వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మస్కు నరసింహ, యాచారం మండల పార్టీ ఆఫీసులో ఘనంగా నిర్వహించారు. ఆరు దశాబ్దాల ఆకాంక్ష,నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల సుందర స్వప్నం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీ రుణాన్ని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకొని తీర్చుకోవడం జరిగిందని కాంగ్రెస్ నాయకులు కొనియాడారు. నీళ్లు నిధులు నియామకాల కోసం ఏర్పడిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని బిఆర్ఎస్ పార్టీ నాయకులు దొరల తెలంగాణగా మార్చి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని, నేడు వారి కబంధహస్తాల నుంచి విముక్తి కలిగించి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అధికారాన్ని ఇచ్చారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మస్కు నరసింహ అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ముచ్చర్ల సంపత్ కుమార్,(ఎమ్ ఆర్ ఆర్ యువసేన ప్రెసిడెంట్ ఇబ్రహీంపట్నం), మండల కిసాన్ సెల్ అధ్యక్షులు లిక్కి పాండురంగారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కోరే జగదీష్ రావు, బీసీ సెల్ మండల అధ్యక్షులు వరికుప్పల తిరుమలేష్, మండల ఎస్టీ



సెల్ అధ్యక్షులు రమావత్ రాజేందర్, బీసీ సెల్ ఉపాధ్యక్షులు నారోజు శివలింగ చారి, మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ ఇబ్రహీం, ఎమ్ ఆర్ ఆర్ యాచారం మండల అధ్యక్షులు అఖిల్ ఖాన్, మాజీ సర్పంచ్ వెంకటయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాషా భాయ్, గ్రామ యూత్ నాయకులు గణేష్, మాల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పొలమోని రామలింగం, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తధితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మహిళలకు స్వేచ్ఛ స్వాతంత్ర్యం





రాజాపేట, డిసెంబర్ 09(తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ జన్మదిన కానుకగా కాంగ్రెస్ ప్రభుత్వం శనివారం ప్రారంభించిన మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాలే సుమలత పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో మహిళలకు నిజమైన స్వేచ్ఛ స్వాతంత్రం లభిస్తుందని తెలిపారు. మహిళలు బాలికలు యువతుల పక్షాన ఆమె ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీకి రుణపడి ఉన్నామని, ఆమె కలలు కన్నా తెలంగాణ ఆవిష్కరణ కోసం అందరూ భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచి ఆడేపు ఈశ్వరమ్మ శ్రీశైలం, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాలే సుమలత, ఇతర మహిళలు, కాంగ్రెస్ సీనియర్లు కేకు కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం రాజాపేట లోని ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ చేశారు. నినాదాలు చేస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు. "సీఎం రేవంత్ రెడ్డి జిందాబాద్"," సోనియా గాంధీ నాయకత్వం వర్ధిల్లాలి", ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య జిందాబాద్" అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు గౌటే లక్ష్మణ్, నమిల కేదారి, వార్డు సభ్యురాలు ఉమా, సిల్వేరు బాలరాజు గౌడ్, మేడిశెట్టి సురేందర్, ఐరెని నవీన్ కుమార్, నాగిర్తి రాజిరెడ్డి, అంకతి బాలయ్య, మసిరెడ్డి సురేందర్ రెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు రంజి నాయక్, విఠల్ నాయక్, అకిరెడ్డి రమేష్, నర్సెట్టి కనకయ్య, వైరాగ్యం చంద్రశేఖర్, గుర్రం శ్రవణ్ కుమార్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఈ జీవితం ప్రజాసేవకే అంకితం

- త్వరలో నమస్తే దేవరకద్ర కార్యక్రమం
- దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి.మదుసుధన్ రెడ్డి





దేవరకద్ర ప్రతినిధి, డిసెంబర్ 09(తీన్మార్ న్యూస్): ఈ జీవితం ప్రజాసేవకే అంకితం అని, అతి త్వరలో గ్రామ గ్రామానికి నమస్తే దేవరకద్ర కార్యక్రమం పేరుతో నేరుగా ప్రజలను కలిసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి. మదుసుధన్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే గా ప్రమాణా స్వీకారం చేసిన అనంతరం మొదటి సారిగా ఆయన నియోజక వర్గంలోని అడ్డాకుల మండల కేంద్రం నుండి కొత్తకోట పట్టణానికి మహిళా ప్రయాణికులతో పాటు బస్సులో ప్రయాణించారు. అనంతరం కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రానికి ఎమ్మెల్యేగా గెలుపొంది, మొదటిసారి మండల కేంద్రానికి విచ్చేసిన జియంఆర్ కి ఘన స్వాగతం పలికిన కొత్తకోట మున్సిపాలిటీ మరియు మండల ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఈ సందర్భంగా అశేష జనవాహిని, కాంగ్రెస్ శ్రేణులను ఉద్దేశించి జిఎంఆర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ జయంతిని పురస్కరించుకుని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో రెండింటిని శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అమలు లోకి తీసుకువచ్చి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామని ఎమ్మెల్యే జి. మదుసుధన్ రెడ్డి అన్నారు. ఆరు గ్యారంటీల్లో రెండైన మహిళాలకు ఉచిత ప్రయాణం, ఆరోగ్య శ్రీ పథకం పెంపు ను అమలు చేయడం జరిందని, మిగతా వాటిని కూడా త్వరలో అమలు చేసి తీరుతామన్నారు. గత ప్రభుత్వ అవినీతి, అసమర్ధ పాలన కాదని,నాకు ఓటు వేసి ఆశీర్వదించి ఎమ్మెల్యే గా గెలిపించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. వారంలో నాలుగు రోజులు నియోజకవర్గంలో పర్యటిస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన కోరారు. తన గెలుపులో కీలక పాత్ర పోషించిన కొత్తకోట మండలాన్ని, కొత్తకోట మున్సిపాలిటీ ప్రజలకు మరియు నియోజకవర్గ ప్రజలకు జిఎంఆర్ ధన్యవాదాలు తెలియజేశారు. తనకు పెద్ద ఎత్తున మద్దతును ఇచ్చి అండగా నిలబడ్డ దేవరకద్ర నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటానని, పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ, ఆశకార్యకర్తలకు శిక్షణ

డిచ్‌పల్లి: మండలకేంద్రంలోని సీహెచ్‌సీలో డీఎంహెచ్‌వో డాక్టర్ తుకారాం రాథోడ్ ఆధ్వర్యంలో ఆశ కార్యకర్తలకు ప్రథమ చికిత్సపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పీవోడీటీటీ అధికారి డాక్టర్ నాగరాజు హాజరై మాట్లాడారు. అత్యవసర సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి క్లుప్తంగా వివరించారు. సమీకృత ప్రాథమిక ఆరోగ్య సేవలు, చెవి, ముక్కు, గొంతు, కంటి సమస్యలపై వివరించారు. ప్రమాదాలు జరిగిన వారికి అందించాల్సిన ప్రథమ చికిత్సపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీహెచ్‌సీ సిబ్బంది, ఆశ కార్యకర్తలు స్వామి సులోచన, రాణి, పద్మలత, సుకన్య, భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. చందూర్ మండల కేంద్రంలో చందూర్, మోస్రా, వర్ని పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లకు ఐఎల్‌ఏపై శిక్షణ ఇచ్చారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ మమత సెక్టార్ మీటింగ్‌తో పాటు పలు అంశాలపై అవగాహన కల్పించారు. గర్భిణులు



తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పౌష్టికాహార ఆవశ్యకత, నెలల వారీగా చేయించుకోవాల్సిన వైద్యం, తీసుకోవాల్సిన ఆహారం తదితర అంశాలపై అంగన్‌వాడీ టీచర్లకు సులభతరంగా అర్థమయ్యేలా చార్ట్‌ల ద్వారా అవగాహన కల్పించారు. నవజాత శిశువుల సంక్షేమానికి కృషిచేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల పరిధిలోని వివిధ గ్రామాల అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# హామీ ఇచ్చాం - అమలు చేశాం

- మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం
- మహాలక్ష్మి పథకాన్ని లాంచనంగా ప్రారంభం
- విజయం కోసం అహర్నిశలు శ్రమించిన కార్యకర్తలకు ధన్యవాదాలు
- మహిళా మణులతో ముచ్చటించిన
- దేవరకద్ర నియోజకవర్గ శాసనసభ్యులు జి. మధుసూధన్ రెడ్డి(జిఎంఆర్)
- మాజీ ఎమ్మెల్యే సీతమ్మ





దేవరకద్ర ప్రతినిధి, డిసెంబర్ 09(తీన్మార్ న్యూస్): మహబూబ్ నగర్ జిల్లా, దేవరకద్ర నియోజకవర్గం, అడ్డాకుల మండల కేంద్రంలో మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే మహాలక్ష్మి పథకాన్ని లాంచనంగా ప్రారంభించి, బస్సుకు పూజలు నిర్వహించి, బస్సులో ప్రయాణించి, మహిళా మణులతో ముచ్చటించిన దేవరకద్ర నియోజకవర్గ శాసనసభ్యులు జి. మధుసూధన్ రెడ్డి(జిఎంఆర్) దంపతులు, మాజీ ఎమ్మెల్యే సీతమ్మ , టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి తదితర కాంగ్రెస్ నాయకులు హాజరైనారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేగా గెలుపొంది మొదటిసారి అడ్డాకుల మండల కేంద్రానికి విచ్చేసిన జియంఆర్ కి ఘన స్వాగతం పలికిన అడ్డాకుల మండల ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అనంతరం జిఎంఆర్ మాట్లాడుతూ తన గెలుపులో భాగ్యస్వామ్యమైన నియోజకవర్గ ప్రజలకు, విజయం కోసం అహర్నిశలు శ్రమించిన కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు జియంఆర్ గారు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఘనంగా సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలు



గరిదేపల్లి, డిసెంబర్ 09(తీన్మార్ న్యూస్): గరిదేపల్లి మండలం పొనుగోడులో ఘనంగా తెలంగాణ తల్లి సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలను మాజీ టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ కి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ కటకం రమేష్, పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నేలపట్ల వెంకటేశ్వర్లు, మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ బత్తిని రాంబాబు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మచ్చ హుస్సేన్, కటికం లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు వనపర్తి గురవయ్య, యువజన నాయకులు బత్తిని వేణు, సోమగాని వెంకన్న, నక్క వెంకన్న, సోషల్ మీడియా ఇన్చార్జి నందిపాటి కరుణాకర్, సోషల్ మీడియా ఇంచార్జ్ చిలక మనోజ్, నందిపాటి రాజేష్, నందిపాటి రమేష్, షేక్ అఫ్రీది, ఇమ్మానులు, చిటికెల కిరణ్, అనిల్, షేక్, సాయి, పోలంపల్లి సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ జెడెంగే హనుమంతు కొడింబా సూచన
- ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీ పెంపు కార్యక్రమాలు ప్రారంభం







భువనగిరి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 09(తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే అన్నారు. శనివారం నాడు భువనగిరి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ పరిమితిని రూ. 10 లక్షలకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం గతంలో రూ.5 లక్షలు ఉన్న ఆరోగ్యశ్రీ పరిమితిని ప్రస్తుతం రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద రూ.10 లక్షలకు పెంచడం జరిగిందని, ఈ పథకం కింద ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు గుర్తింపు పొందిన ప్రైవేటు ఆసుపత్రుల్లో రూ.10 లక్షల వరకు ఉచిత వైద్య సౌకర్యం కల్పించడం జరుగుతుందని వివరించారు. ఈ సందర్భంగా ఆరోగ్యశ్రీ పథకం పోస్టరును ఆవిష్కరించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ప్రవేశపెట్టిన మహాలక్ష్మీ ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కలెక్టర్ ప్రారంభించి అదే బస్సులో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నుండి భువనగిరి బస్టాండ్ వరకు మహిళలు, అధికారులతో కలిసి ప్రయాణం చేశారు. కార్యక్రమాలలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ కలెక్టర్ ఏ.భాస్కరరావు, యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి కార్యనిర్వాహక అధికారి ఎన్.గీత, యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్ పర్సన్ సుధా హేమేంధర్ గౌడ్, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి అన్నపూర్ణ, జిల్లా రోడ్డు రవాణా అధికారి సురేందర్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పరిపూర్ణాచారి, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ చిన్ను నాయక్, ఆర్టీసీ డివిజనల్ మేనేజర్ శ్రీనివాస్ గౌడ్, మహిళలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రయాణ ప్రాంగణ పనుల్లో వేగం

యాదగిరిగుట్ట,:తెలంగాణలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమై యాదాద్రిలో భక్తులకు అనుగుణంగా రవాణా వసతులు కల్పించే క్రమంలో ఆలయా నికి రాకపోకల కోసం చేపట్టిన ప్రత్యేక ప్రయాణ ప్రాంగణ నిర్మాణం పనులను ఇటీవలే వేగంవంతం చేశారు.క్షేత్రాభివృద్ధిలో భాగంగా వైటీడీఏ ఆధ్వర్యంలో ఆర్ఎండ్‌బీ శాఖ పర్యవేక్షణలో నిర్మాణ పనులు జరుగు తున్నాయి.

పంచనారసింహుల కొండ దిగువన ఉత్తర దిశలోని ఆలయ వనరుల ప్రాంగణంలో రూ.7.08 కోట్ల వ్యయం, 10 ప్లాట్ ఫారాలతో బస్‌స్టేషన్ కడుతున్న విషయం తెలిసిందే. స్టేషన్లో... క్షేత్ర సందర్శనకు వివిధ జిల్లాల నుంచి వచ్చే యాత్రికుల కోసం అయిదు ఎకరాల్లో నిర్మితమైన ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణం పక్కనే ఆలయ బస్‌స్టేషన్ నిర్మిస్తున్నారు. దైవారాధనల్లో పాల్గొనేందుకు కొండపైకి వెళ్లేందుకు నిర్మిస్తున్న స్వామి వారి బస్‌స్టేషన్లో పది ఫ్లాట్ ఫారాలను వైటీడీఏ క ల్పిస్తోంది. స్త్రీలు, పురుషులకు వేర్వేరుగా శౌచాలయాలు,

టికెట్ కౌంటర్లు, ఏటీఎంలు, ప్రవేశం పోర్టికో, దుకాణాలు, క్లాక్ రూమ్స్, ఎగ్జిట్ పోర్టికో, విశ్రాంతి హాల్, తాగునీటి కూ లర్లతో పాటు మరిన్ని సదుపాయాలు సమకూర్చనున్నారు. 2.22 ఎకరాల్లో ఏర్పాటవుతున్న స్టేషన్ నిర్మాణంలో పైకప్పు పనులు పూర్తయి, బ్రిక్స్ పనులు జరుగు తున్నాయి. మరో మూడు నెలల్లో ప్రాంగణం అందుబాటులోకి రాగలదని సంబంధిత ఈఈ వెంకటేశ్వరరెడ్డి తెలిపారు.

# అట్టహాసంగా ప్రారంభమైన గురుకుల రాష్ట్రస్థాయి క్రీడలు

రాజపేట, డిసెంబర్ 09(తీన్మార్ న్యూస్): తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో 2023- 2024 సంవత్సరంకు సంబంధించిన 9వ రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ మీట్ రాష్ట్రవ్యాప్తంగా 4 వేదికల్లో ఈనెల తేది 9 నుండి 12తేది వరకు జరుపబడుచున్న క్రీడల్లో భాగంగా మొదటిరోజు శనివారం రాజాపేటలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల, కళాశాల లో జరుగుచున్న కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ జాయింట్ సెక్రెటరీ, సక్రునాయక్,ఎస్ డిసిసి చైర్మన్ అనురాధ, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్, రాజాపేట ఎంపీపీ గోపగని బాలమణి యాదగిరి గౌడ్, రాజపేట సర్పంచ్ ఆడేపు ఈశ్వరమ్మ శ్రీశైలం, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ ఎం.రమేశ్, వార్డ్ మెంబర్ ఎర్రగోకుల జశ్వంత్, నల్లగొండ ప్రాంతీయ సమన్వయాధికారిని ఎన్.అరుణ కుమారి, యాదాద్రి ప్రాంతీయ సమన్వయాధికారిని రజిని, యాదాద్రి జిల్లా సమన్వయ అధికారి శ్రీరామ్ శ్రీనివాస్ హాజరయ్యారు. అదే విధంగా వివిధ పాఠశాల మరియు కళాశాలల ప్రిన్సిపాల్స్, పిడి, పిఈటి లు కూడా హాజయ్యారు. ఈ కార్యక్రమానికి స్థానిక పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్ నరసింహ చారి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన సక్రు నాయక్ జ్యోతి ప్రజ్వలనము చేసి మహనీయుల చిత్రపటములకు పూలమాలలు సమర్పించినారు. వందేమాతరం జాతీయగీతంను ఆలపించారు. తర్వాత అతిథులందరు ఓవరాల్ ఇంఛార్జి ఉదయ్ భాస్కర్, క్రీడల ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాస్ సహకారంతో జాతీయ, ఒలింపిక్స్, మరియు సొసైటీ జెండాలను ఎగురవేశారు. ఇందులో భాగంగా వివిధ కళాశాలల నుండి వచ్చిన క్రీడాకారులు మార్చ్ ఫాస్ట్ ను అంగరంగ వైభోగంగా నిర్వహించారు. ఈ సంద్భంగా ముఖ్య అతిథి సక్రు నాయక్ మాట్లాడుతూ ఈ క్రీడల పోటీలను స్ఫూర్తిగా తీసుకొని, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి వరకు ఎదగాలని క్రీడాకారులను ఉత్తేజపరిచారు.గౌరవ అతిథిగా











వచ్చిన అనురాధ, బాలమణి, ఈశ్వరమ్మ, జ్యోతి, మాట్లాడుతూ క్రీడల్లో పాల్గొనే విద్యార్థులు శారీరకంగా, మానసికంగా బలపడాలంటే క్రీడలు చాలా ఉపయోగ పడతాయని చెప్పారు. జీవితంలో గెలుపు ఓటములు సహజమని, ఈ రోజు ఓటమే రేపటి విజయానికి తొలమెట్టు అని తెలిపారు. జాతీయస్థాయిలో రాణించుటకు ఈ పోటీలు ఎంతో దోహదపడతాయని తెలిపారు.ఆర్సీఓ ఎన్.రజిని మాట్లాడుతూ నిరంతర సాధనతోనే విద్యార్థులు అన్ని రంగాలలో అభివృద్ధిని సాధిస్తారని చెప్పి క్రీడాకారులను ఉత్సాహ పరిచారు.

పాఠశాల ప్రధానాచార్యులు మాట్లాడుతూ విద్యార్థులు సాధించిన ప్రగతిని ప్రస్తావిస్తూ విద్యార్థులు ఇంకా అన్ని రంగాలలో ప్రగతిని సాధించాలని కోరారు. రాజాపేట లో రాష్ట్రస్థాయి క్రీడల నిర్వహణ సందర్భంగా పండుగ వాతావరణం నెలకొంది.

# రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు కొలనుపాక విద్యార్థుల ఎంపిక




ఆలేరు, డిసెంబర్ 09(తీన్మార్ న్యూస్): ఇటీవల భువనగిరిలో జరిగినటువంటి ఎస్జీఎఫ్ జిల్లా స్థాయి చెస్ పోటీలో మండలంలోని కొలనుపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు బి.శ్రావణ్ కుమార్, కే.రామ్ చరణ్ లు పాల్గొని రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే రామచంద్రయ్య, విద్యా కమిటీ చైర్మన్ రాజబోయిన కొండల్, పిటి ఏ.లింగయ్య మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులను అభినందించారు.

# జీవ వ్యర్థాల నిర్వహణపై నిర్లక్ష్యం

సిరిసిల్ల:పల్లెలు, పట్టణాల్లోని ఆసుపత్రుల నుంచి వచ్చే బయో, మెడికల్ వ్యర్థాల నిర్వహణలో నిబంధనలు పాటించడం లేదు. వీటిని సక్రమంగా నిర్వీర్యం చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటం ప్రజారోగ్యం, పర్యావరణానికి ముప్పుగా పరిణమిస్తోంది. చాలా మంది ఆర్ఎంపీ, పీఎంపీలు, మందుల దుకాణదారులు కాలం చెల్లిన మందులు, సిరప్‌లను మురుగు కాల్వల్లో పడేస్తున్నారు. వ్యర్థాలను శాస్త్రీయంగా నిర్వహించే ప్రక్రియ గాడి తప్పి అనర్థాలకు దారితీస్తోంది. స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకింగ్‌లో దేశంలో ఉమ్మడి జిల్లా ముందు వరుసలో ఉంది. అయితే బయో, మెడికల్ వ్యర్థాల నిర్వహణలో వెనకబడింది. పంచాయతీలు, పురపాలికలు ఆసుపత్రుల వ్యర్థాల సేకరణపై దృష్టి పెట్టకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై సిరిసిల్ల పురపాలికలో ఇటీవల ఆర్ఎంపీ, పీఎంపీలకు అవగాహన సదస్సు నిర్వహించారు. బయో, మెడికల్ వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో నిర్వీర్యం చేయాలి.

వీటి నిర్వహణకు కరీంనగర్‌లో ఒకే ఇన్సులరేషన్ ఏజెన్సీ ఉంది. ఉమ్మడి జిల్లాలోని ఆసుపత్రులన్నింటి నుంచి వ్యర్థాలను వీరే సేకరిస్తారు. ఆసుపత్రుల నుంచి వెలువడే వ్యర్థాలను బట్టి నెలకు కొంత మొత్తం చెల్లించి ఈ ఏజెన్సీకి అప్పగిస్తారు. దీనికోసం ఆసుపత్రుల్లో నీలం, ఎరుపు, పసుపు రంగుల్లో మూడు రకాల డబ్బాలను ఏర్పాటు చేస్తారు. రోగుల శస్త్రచికిత్సల్లో తొలగించిన టిష్యూ (శరీర భాగాలు), ఫ్లూయిడ్స్, కత్తులు, రక్తపు మరకల దూది, వస్త్రాలు, సూదులు ఇలా వేర్వేరుగా ఉంచుతారు. వీటిని ఆసుపత్రిలో ప్రత్యేక ప్రదేశంలో ఉంచుతారు. ఏజెన్సీ క్రమం తప్పకుండా వీటిని తీసుకెళ్తుంది. వీటిని శాస్త్రీయ పద్ధతిలో నియమిత ఉష్ణోగ్రత వద్ద యంత్రంలో వేసి దహనం చేస్తారు. ఒకప్పుడు గాజు సిరంజీలు సూదులు వినియోగించేవారు. వీటిని



సరిగా శుభ్రపరచక వ్యాధుల వ్యాప్తికి కారణమవుతున్నాయని డబ్ల్యూహెచ్‌వో (ప్రపంచ ఆరోగ్య సంస్థ) నిషేధించింది. ఒకసారి వాడి పడేసే (సింగిల్ యూజ్) సిరంజీలు, సూదులు వాడుతున్నారు. ప్రమాదాల్లో రక్తస్రావం జరిగినపుడు కట్టుకట్టడం వాటికి ఉపయోగించిన దూదిని అక్కడే పడేస్తుంటారు. వీటితోపాటు ఇతర మెడికల్ వ్యర్థాలను చెత్తలో కలిపి పంచాయతీ చెత్త సేకరణకు ఇస్తుంటారు. వీటిని తరలించడం, వేరు చేయడంలో ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా సిబ్బంది వ్యాధుల బారినపడే ప్రమాదం ఉంది. చాలా గ్రామాల్లో వైద్యులు వీటిని చెత్తకుప్పలు, మురుగు కాల్వల్లో పడేస్తున్నారు. ఆసుపత్రుల్లో చికిత్స సమయంలో రోగుల నుంచి వెలువడే ఫ్లూయిడ్స్‌ను సీవరేజీ ట్రిట్‌మెంట్ చేయకుండానే డ్రైనేజీలోకి వదులుతున్నారు. డంపింగ్ యార్డులో పడేసిన యాంటీబయాటిక్స్ మందులు కుళ్లిపోవడం వల్ల వాటి నుంచి కొత్తరకం బ్యాక్టీరియాలు పుట్టుకొస్తున్నాయి. వాయు, జల కాలుష్యంతో మూత్రపిండాలు, కాలేయ సమస్యలు, హైపటైటిస్ వంటి వ్యాధులు వ్యాపిస్తున్నాయి.

# అక్రమ తవ్వకాలు.. అడ్డుకోని అధికారులు..

ఆసిఫాబాద్: జిల్లాలో గనుల శాఖ నిస్తేజంగా మారింది. నిర్దేశించిన భూ విస్తీర్ణంలో తవ్విన ఖనిజాన్ని తూకం వేసి అందుకు అనుగుణంగా సీనరేజి రుసుం విధించడం, అధికలోడ్ వాహనాన్ని జప్తు చేయడం, జరిమానా విధించడం మచ్చుకైనా కనిపించడం లేదు. వెరసి లీజు గడువు ముగిసినా.. ఇష్టానుసారంగా భారీ లోతుల్లో తవ్వకాలు జరపడం, ప్రమాదకరంగా ప్రధాన రహదారిని ఆనుకునే రాత్రీపగలు తెల్లసుద్దను పొక్లెయిన్‌తో వెలికితీయడం జిల్లాలో సర్వ సాధారణంగా మారింది. తనిఖీల ఊసే లేకపోవడం, వే-బ్రిడ్జి తొలగించడంతో గనుల యజమానుల అక్రమాలు ఆకాశమే హద్దుగా సాగుతున్నాయి. సరకు ఎంత పోతుందో, ఎంత మేర తవ్వుతున్నారో అనే లెక్కలు సంబంధిత శాఖ అధికారుల వద్ద లేకుండా పోయాయి.జిల్లాలో కంకర క్వారీలు, క్రషర్లు, తెల్లసుద్ద క్వారీలు మొత్తం 20 వరకు ఉన్నాయి. ఇందులో కాగజ్‌నగర్ క్రాస్ రోడ్ సమీపంలో 8 తెల్లసుద్ద క్వారీలు, 78 హెక్టార్లలో అంటే 192 ఎకరాల్లో విస్తరించి ఉన్నాయి. 20 సంవత్సరాల నుంచి అవి కొనసాగుతుండగా, నలుగురు వ్యక్తుల క్వారీల గడువు ముగిసింది. మరో నాలుగు మాత్రమే నడుస్తున్నాయి. తెల్లసుద్దను తవ్వాక వేబ్రిడ్జి వద్ద తూకం వేస్తే, సరకు బరువుకు సంబంధించిన సీనరేజి బిల్లు గనుల శాఖకు చెల్లించాలి. నాలుగు వరుసల జాతీయ రహదారి విస్తరణలో భాగంగా సంవత్సరం క్రితమే వేబ్రిడ్జిని తీసేశారు. ప్రస్తుతం గుత్తేదారే ఎక్కడో తూకం వేసి, అదే బిల్లును గనులశాఖకు చూపుతూ తోచినంత ముట్టజెప్తున్నారు. సిరామిక్స్ పైపుల తయారీకి వినియోగించే తెల్లసుద్దను మంచిర్యాల, హైదరాబాద్, మహారాష్ట్రకు తరలిస్తున్నారు. టన్ను తెల్లసుద్దకు గుత్తేదారు రూ.40 చొప్పున సీనరేజి చెల్లించాల్సి ఉంటుంది. 192 ఎకరాల్లో సాగుతున్న ఈ తవ్వకాలకు అడ్డూఅదుపు లేకుండా పోతుంది. ప్రస్తుతం రాంపూర్ సమీపంలో ఎలాంటి అనుమతులు లేకుండానే తెల్లసుద్ద తవ్వకాలు జరుగుతున్నాయి. రెండు, మూడు మీటర్ల లోతు మేర మాత్రమే తవ్వకాలు



జరిపాల్సి ఉండగా, 50 నుంచి 60 మీటర్ల లోతులో తవ్వుతున్నారు. ఈ ప్రాంతమంతా పెద్దపెద్ద గుంతలమయంగా మారింది. క్వారీలకు హద్దులు లేకపోవడంతో ఎక్కడ పడితే అక్కడ తవ్వకాలు చేపడుతూ, నిర్ణీత విస్తీర్ణానికి మించి ఖనిజ సంపద లూటీ చేస్తున్నారు. పరిమితికి మించి లోడ్‌తో, ఎలాంటి అనుమతులు లేకుండా వెళ్తున్న తెల్లసుద్ద లారీలను రవాణాశాఖ అధికారులు, పోలీసులు పట్టుకున్న ఘటన జిల్లాలో ఒక్కటీ లేదు. రెండేళ్ల క్రితం అటవీశాఖ అధికారులు తెల్లసుద్దను తరలిస్తున్న మూడు లారీలను పట్టుకుని సీజ్ చేశారు. అనంతరం అధికారులెవరూ వీటిపై దృష్టి సారించకపోడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇన్నాళ్లు రహదారికి కొద్ది దూరంలో తవ్వకాలు జరిపిన గుత్తేదారులు ప్రస్తుతం పూర్తిగా రోడ్డును ఆనుకునే భారీ తవ్వకాలు చేపడుతున్నారు. ఈ విషయంలో ఆర్అండ్‌బీ అధికారులు సైతం పట్టనట్లుగానే ఉంటున్నారు. అంతర్రాష్ట్ర రహదారిపై, నిత్యం రద్దీగా ఉండే ప్రాంతంలో ఇలాంటి తవ్వకాలను అడ్డుకోవాల్సిన గనులశాఖ అధికారులు అటువైపు వెళ్లడమే మానేశారు. క్వారీల ఉన్నచోట వాహనం ఏ మాత్రం అదుపు తప్పినా భారీ గోతుల్లోకి వెళ్లి పెనుప్రమాదం సంబంధించే అవకాశం ఉంది. పూర్తిగా ఏజెన్సీ ప్రాంతమైన ఈ ప్రభుత్వ భూమిలో గిరిజనులను ముందుంచి బడా బాబులు, నేతలు ఖనిజ సంపదను కొల్లగొడుతున్నారు.

# ఖాతాల్లో జమవుతున్న రైతుబంధు నగదు



కరీంనగర్,: రైతన్న ఇంటికి పెట్టుబడి సాయం చేరుతోంది. యాసంగి సాగుకు సిద్ధమైన తరుణంలోనే రైతుబంధు అందుతోంది. మూడురోజుల నుంచి రైతుల ఖాతాల్లో నగదు జమ చేసి, సీఎం కేసీఆర్ పేరిట సెల్‌ఫోన్లకు మెస్సేజ్‌లు పంపిస్తుండడంతో రైతులు ఆనందంలో మునిగిపోయారు. సీజన్ ప్రారంభంలో పెట్టుబడికి పైసలు అందుతుండడంతో సంబురపడుతున్నారు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా సీఎం చిత్రపటాలకు పాలాభిషేకం చేసి, కృతజ్ఞతలు తెలిపారు. సీఎం సారు చెప్పిటనట్లే రైతుబంధు సాయాన్ని పంట పెట్టుబడి, వ్యవసాయపనులకు ఉపయోగించుకుంటామని చెబుతున్నారు. జిల్లాలో మొత్తం 1,79,957 మంది రైతులకు రూ.175 కోట్ల 38 లక్షల 44 వేల 965 మంజూరు చేశారు. ఇందులో ఈ రోజు వరకు 1,59,434 మంది రైతులకు సంబంధించిన వివరాలను వ్యవసాయ అధికారులు ట్రెజరీకి పంపించారు. రూ.114 కోట్ల 91 లక్షల 89 వేల 274 మొత్తం వీరికి చెల్లించాల్సి ఉండగా ఇప్పటి వరకు 1,18,872 మందికి రూ.56 కోట్ల 97 లక్షల 26 వేల 760 రైతుల ఖాతాల్లో జమయ్యాయి. 83 వేల 405 మంజూరు చేశారు. ఇందులో ఈ రోజు వరకు 1,24,841 మంది రైతులకు సంబంధించిన వివరాలను వ్యవసాయ అధికారులు ట్రెజరీకి పంపించారు. రూ.89 కోట్ల 92 లక్షల 43 వేల 186 మొత్తం వీరికి చెల్లించాల్సి ఉండగా ఇప్పటి వరకు 94,448 మందికి రూ.46 కోట్ల 41 లక్షల 67 వేల 087 రైతుల ఖాతాల్లో జమయ్యాయి. జిల్లాలో మొత్తం 2,15,033 మంది రైతులకు రూ.206 కోట్ల 63 లక్షల 84 వేల 924 మంజూరు చేశారు. ఇందులో ఈ రోజు వరకు 1,90,656 మంది రైతులకు సంబంధించిన వివరాలను వ్యవసాయ అధికారులు ట్రెజరీకి పంపించారు. రూ.134 కోట్ల 51 లక్షల 62 వేల 450 మొత్తం వీరికి చెల్లించాల్సి ఉండగా ఇప్పటి వరకు 1,49,120 మందికి రూ.74 కోట్ల 75లక్షల 67 వేల 827 రైతుల ఖాతాల్లో జమయ్యాయి. జిల్లాలో 1,28,361 మంది రైతుల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదవగా, ఇప్పటి వరకు 1,19,291 మంది రైతులకు రూ.125,98,37,444 కోట్లను వారీ బ్యాంకు ఖాతాలో ప్రభుత్వం జమచేసింది. జమయిన వెంటనే సెల్‌ఫోన్లకు మెసేజ్ రావడంతో రైతులు చూసుకుని మురిసి పోయారు.

# చరవాణి నిషేధం.. అమలులో నామమాత్రం



కొడిమ్యాల:మానవ జీవితంలో చరవాణి ఒక భాగమైంది. ఉపాధ్యాయులు చరవాణి ఉపయోగించడం వలన పాఠశాల సమయం, విద్యా బోధనలో నాణ్యత, ఏకాగ్రత లోపిస్తుంది. దీన్ని అరికట్టడానికి ప్రభుత్వం, విద్యాశాఖ ద్వారా తరగతి గదుల్లో చరవాణిని నిషేధిస్తూ గతంలోనే జీవో జారీ చేసింది. కానీ దాని అమలులో అధికారుల అలసత్వంతో ఇప్పటికీ అనేక పాఠశాలల్లో ఉపాధ్యాయులు విచ్చలవిడిగా చరవాణులను వినియోగిస్తున్నారు. దీంతో విద్యార్థులు నాణ్యమైన విద్యకు దూరమవుతున్నారు. ఉన్నత పాఠశాల విద్యార్థులపై ఎక్కువగా ప్రభావం చూపుతుంది. త్వరలో పదో తరగతి పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో పాఠశాల అవసరాలకు కాకుండా వ్యక్తిగత విషయాలకు చరవాణులను ఉపయోగించకుండా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంది. పాఠశాల తరగతి గదుల్లోకి చరవాణి తీసుకెళ్లడాన్ని నిషేధిస్తూ రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ద్వారా గతంలో ఉత్తర్వులు జారీ అయ్యాయి. జీవో ప్రకారం ప్రతి ఉపాధ్యాయులు తమ వెంట తీసుకొచ్చే చరవాణులను పాఠశాల సమయంలో ప్రధానోపాధ్యాయుని వద్ద ఉంచాలని, తిరిగి ఇంటికి వెళ్లే సమయంలో తీసుకుని వెళ్లాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. పాఠశాల విరామ సమయంలో, అత్యవసర సమయంలో ప్రధానోపాధ్యాయుని అనుమతి మేరకు చరవాణి ఉపయోగించడానికి మాత్రమే అవకాశం కల్పించినట్లు అధికారులు పేర్కొంటున్నారు. తరగతి గదుల్లోకి చరవాణి తీసుకెళ్లడాన్ని నిషేధించిన అధికారులు దాని అమలు తీరుపై పూర్తిస్థాయిలో దృష్టి సారించలేకపోతున్నారు. ఫలితంగా పాఠశాలల్లో చరవాణి వినియోగానికి అడ్డుకట్ట వేయలేకపోతున్నారు. తరగతి గదిలో ఉపాధ్యాయులు చరవాణి ఉపయోగించడం వల్ల పాఠశాల సమయం వృథా అవుతుంది. విద్యాబోధనకు ఆటంకం కలగడమే కాకుండా విలువైన సమయాన్ని విద్యార్థులు నష్టపోవాల్సి వస్తుంది. బోధన విషయంపై ఏకాగ్రత కోల్పోతున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులను అనుకరిస్తూ ఇంటి వద్ద చరవాణులను ఉపయోగిస్తున్నారు. పూర్తిస్థాయిలో చదువును పక్కనబెట్టి గంటల తరబడి సెల్‌ఫోన్లకే పరిమితమవుతున్నారు. తద్వారా క్రమశిక్షణ దూరమై, క్రమేపి చదువుల్లో వెనకబడిపోతున్నారు. మరోవైపు కొందరు ఉపాధ్యాయులు తమ సొంత వ్యాపారాల కోసం పాఠశాల సమయాన్ని వృథా చేస్తున్నారనే ఆరోపణలు సైతం వెల్లువెత్తుతున్నాయి.

# ప్రభుత్వ కార్యాలయాలను శుభ్రంగా ఉంచాలి

విద్యానగర్, : రోడ్లు, ప్రభుత్వ కార్యాలయాలను ప్రతిరోజూ శుభ్రం చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ఆయన వివిధ జిల్లాల అదనపు కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ప్రతి ఇంటి నుంచి తడి పొడి చెత్త సేకరించి ట్రాక్టర్ ద్వారా డంపింగ్ యార్డ్‌కు చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వైకుంఠధామంలో తాగునీరు, విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఉపాధి హామీ నిధుల ద్వారా జిల్లాల్లో గ్రామ పంచాయతీ భవనాలు కొత్తగా మంజూరయ్యాయని, త్వరలో పనులను ప్రారంభించాలని సూచించారు. ఐఎఫ్ఎంఎస్ పోర్టల్ లో పెండింగ్‌లో ఉన్న చెక్కులు, ట్రెజరీలో పెండింగ్‌లో ఉన్న చెక్కులను ఇటీవల పీఎఫ్ఎంఎస్ ద్వారా చెల్లింపులు పూర్తి చేసినట్లయితే వాటి వివరాలు సమర్పించాలన్నారు ట్రెజరీ చెక్కులను పీఎఫ్ఎంఎస్‌లో ఇక నుంచి జనరేట్ చేయవద్దని సూచించారు. ఎస్ఎఫ్‌సీ నిధులు త్వరలో విడుదలవుతాయని తెలిపారు. ట్రెజరీ చెక్కులు పెండింగ్‌లో ఉన్న వాటిని క్లియర్ చేయాలన్నారు. నిబంధనల మేరకు గ్రామ పంచాయతీ తీర్మానాన్ని అనుసరించి ఏ పేమెంట్ అయినా పీఎఫ్ఎంఎస్ నుంచి జనరేట్ చేయవచ్చని వివరించారు.

సర్పంచులకు మండల స్థాయి అధికారులు అవగాహన కల్పించాలని సూచించారు. వీసీలో రాష్ట్ర పంచాయతీరాజ్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్, సుల్తానియా, పంచాయతీరాజ్ కమిషనర్ హనుమంతరావు, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్ దోత్రే, డీఆర్డీవో సాయన్న, జడ్పీ సీఈవో సాయగౌడ్, డీపీవో శ్రీనివాసరావు, అధికారులు పాల్గొన్నారు.

# మహిళలకు బస్సు ఉచిత బస్సు ప్రయాణం



## - ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు


పెబ్బేరు, డిసెంబర్ 09(తీన్మార్ న్యూస్): ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మహాలక్ష్మి పథకం ను శనివారం వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు విజయవర్ధన్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ అవకాశాన్ని ప్రతి మహిళ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అక్కి సుశీల, మాజీ ఎంపీపీ పద్మావతి వెంకటరమణ, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీ శిశు సంక్షేమ శాఖలో భర్తీకానీ పోస్టులు



జగిత్యాల : సంవత్సరాల తరబడి అంగన్ వాడీ టీచర్, హెల్పర్ పోస్టులు భర్తీ కాకపోవడంతో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ లో లక్ష్యం నెరవేరడం లేదు. టీచర్లున్న కేంద్రాల్లో ఆయాలు లేకపోవడం, ఆయాలు ఉన్న కేంద్రాల్లో టీచర్లు లేకపోవడం వంటి పరిస్థితులున్నాయి. నిత్యం పోషణ ట్రాకర్‌లలో పిల్లల వివరాలు ఆన్‌లైన్ చేయడం, చదువు చె ప్పడం, వంట చేయడం, భోజనం వడ్డించడం, పిల్లల ఆలనా పాలన చూ సుకోవడం సమస్యగా మారుతోంది. టీచరు పోస్టులు ఖాళీ ఉంటుం డ డంతో చాలా కేంద్రాల్లో చదువు చెప్పడం సమస్యగా మారింది. పిల్లలను తీసుకొని రావడం, భోజనం వండి, వడ్డించడం మళ్లీ చిన్నారులను ఇంటి వద్ద వదిలివేయడం తోనే సరిపోతోంది. ఫలితంగా గర్భిణులు, బాలింతలకు ప్రతీ రోజు పోషకాహారం అందడం లేదు. చిన్నారులకు ప్రీస్కూల్ విద్య, పౌష్టికాహారం దూరమవుతోంది. జిల్లాలో 4 ఐసీడీఎస్ ప్రాజెక్టులు పనిచేస్తున్నాయి. ధర్మపురి, జగిత్యాల, మల్యాల, మెట్‌పల్లి కేంద్రాలుగా ఐసీడీఎస్ ప్రాజెక్టులున్నాయి. నాలుగు ప్రాజెక్టుల పరిధిలో 1,065 అంగన్ వాడీ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. ధర్మపురి ప్రాజెక్టు పరిధిలో 222, జగిత్యాల పరిధిలో 304, మ ల్యాల పరిధిలో 227, మెట్‌పల్లి పరిధిలో 312 ప్రాజెక్టులు పని చేస్తున్నా యి. జిల్లాలో గల 1,065 కేంద్రాలలో మెయిన్ అంగన్ వాడీ కేంద్రాలు 1,037, మినీ అంగన్ వాడీ కేంద్రాలు 28 ఉన్నాయి. ధర్మపురిలో 18, జగి త్యాలలో 10 మినీ అంగన్ వాడీ కేంద్రాలున్నాయి. జిల్లాలోని అంగన్ వాడీ కేంద్రాల పరిధిలో 75,457 మంది గర్భిణులు, బాలింతలు, చిన్నారులు న్నారు. ఇందులో 9,456 మంది గర్భిణులు, 6,763 మంది బాలింతలు, 7,605 మంది 7 నెలల నుంచి సంవత్సరం చిన్నారులు, 29,431 మంది 1 సంవ త్సరం నుంచి 3 సంవత్సరాల్లోపు చిన్నారులు, 22,203 మంది 3 సంవత్స రాల నుంచి 6 సంవత్సరాల్లోపు చిన్నారులున్నారు. జిల్లాలోని పలు అంగన్ వాడీ కేంద్రాల్లో టీచర్లు, హెల్పర్ల పోస్టులు ఖా ళీగా ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగా 116 అంగన్ వాడీ హెల్పర్ల ఖాళీలున్నా యి. ఇందులో జగిత్యాల ప్రాజెక్టు పరిధిలో 23, ధర్మపురి ప్రాజెక్టులో 24, మల్యాల ప్రాజెక్టులో 27, మెట్‌పల్లి ప్రాజెక్టు పరిధిలో 42 పోస్టులు ఖాళీగా ఉన్నాయి.జిల్లాలో 30 అంగన్ వాడీ టీచర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇందులో ధర్మపురి ప్రాజెక్టు పరిధిలో 10 పోస్టులు, జగిత్యాల ప్రాజెక్టులో 4 పోస్టులు, మల్యాల ప్రాజెక్టులో 8 పోస్టులు, మెట్‌పల్లి ప్రాజె క్టు పరిధిలో 8 టీచర్ల పోస్టులు ఖాళీగా ఉంటున్నాయి. నాలుగేళ్లుగా అం గన్ వాడీ పోస్టులు భర్తీకి నోచుకోవడం లేదు. ఐసీడీఎస్ ప్రాజెక్టు సూపర్ వైజర్ పోస్టులు సైతం పలు ప్రాంతాల్లో ఖాళీగా ఉన్నాయి.

# తగ్గిన దిగుబడి.. దక్కని మద్దతు



జనగామ:ఓ వైపు తగ్గిన దిగుబడి, మరో వైపు దక్కని మద్దతు ధర రైతులకు యాసంగి సీజన్‌లో నష్టాలనే మిగులుస్తున్నాయి. జనగామ జిల్లాలో వరికోతలు ముమ్మరంగా సాగుతున్నా.. వడ్ల కొనుగోలు కేంద్రాల ఏర్పాటు మాత్రం ఇంకా స్పీడ్ అందుకోలేదు. ఆఫీసర్లు రివ్యూలు నిర్వహించడంలో చూపుతున్న వేగం సెంటర్లను ఓపెన్ చేయడంలో చూపడం లేదు. దీంతో రైతులు ప్రైవేట్ వ్యక్తులను వ్యక్తులను ఆశ్రయించే పరిస్థితి ఏర్పడింది. మరో వైపు మార్కెట్‌లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో సైతం రైతులకు మద్దతు ధర దక్కడం లేదు. జనగామ అగ్రికల్చర్ మార్కెట్‌కు ప్రతి రోజు 4 వేల నుంచి 5 వేల బస్తాల వడ్లు వస్తున్నాయి.జనగామ మార్కెట్‌కు 3,243 బస్తాల వడ్లు వచ్చాయి. మద్దతు ధర రూ. 2,060 ఉండగా రైతులకు గరిష్టంగా రూ. 1,625, కనిష్టంగా రూ. 1,503 మాత్రమే దక్కింది. యాసంగి సీజన్ పైభారీగా ఆశలు పెట్టుకున్న రైతులు మొత్తం 1.89 లక్షల ఎకరాల్లో వరి సాగు చేశారు. దీంతో ఈ సారి 2.30 లక్షల టన్నుల దిగుబడి వస్తుందని అంచనా వేశారు. కానీ దేవాదుల నీళ్లు ఇన్‌టైంలో విడుదల చేయకపోవడం, భూగర్భ జలాలు సైతం అడుగంటడంతో పంట దెబ్బతింది. ముందస్తుగా నాట్లు వేసిన పంటలకు తెగుళ్లు సోకాయి. పంట పొట్ట దశలో ఉన్నప్పుడు మెడ విరుపు తెగులు సోకడంతో గొలుసులు పాలు పట్టకుండా ఊస తిరిగిపోయాయి. దీంతో దిగుబడిపై భారీగా ఎఫెక్ట్ పడింది. ఎకరానికి 25 నుంచి 30 క్వింటాళ్ల దిగుబడి రావాల్సి ఉండగా ఈ సీజన్‌లో 20 క్వింటాళ్లు కూడా సరిగా రాలేదని రైతులు అంటున్నారు. ఎకరానికి రూ. 20 వేల నుంచి రూ. 25 వేల వరకు పెట్టుబడి పెట్టామని, దిగుబడి తగ్గడం, మద్దతు ధర దక్కకపోవడంతో నష్టాలు తప్పేలా లేవని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జనగామ జిల్లాలో వడ్ల కొనుగోలు కేంద్రాల ఏర్పాటు లో ఆలస్యం జరుగుతోంది. కోతలు ముమ్మరంగా జరుగుతుంటే.. ఆఫీసర్లు ఇంకా కేంద్రాల ఏర్పాటు సన్నాహాలపైనే ఫోకస్ పెడుతున్నారు. ఈ సీజన్‌లో జిల్లా వ్యాప్తంగా ఐకేపీ ఆధ్వర్యంలో 111, పీఏసీఎస్‌ల ఆధ్వర్యంలో 89 కలిపి మొత్తం 200 సెంటర్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. సెంటర్లను వెంటనే ఏర్పాటు చేయా లని, రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అయినా జిల్లాలో ఇప్పటివరకు సెంటర్ల ఏర్పాట్లు స్పీడందుకోలేదు. యాసంగిలో మూడెకరాల్లో వరి వేసిన. ఎకరానికి రూ. 25 వేల వరకు పెట్టుబడి అయింది. మా ఊరిలో సర్కారు సెంటర్ ఓపెన్ చేయలే. వరి కోసి జనగామ మార్కెట్‌కు తెచ్చిన. క్వింటాల్‌కు రూ. 1,526 ధర వేసిన్రు. సుమారు 100 బస్తాల ధాన్యం అమ్మిన. మా ఊరిలో కొనుగోళ్లు స్టార్ట్? అయితే అక్కడే అమ్మేవాడిని. సెంటర్? ఏర్పాటు కాకపోవడంతో మద్దతు ధర దక్కలేదు.

# సంఘాల పేరు.. వ్యాపారం జోరు!



ఆదిలాబాద్ : పట్టణం నడిబొడ్డున ఉన్న ఈ కల్యాణ మండపం ఓ ఉద్యోగ సంఘానికి చెందినది. శుభకార్యాలకు అద్దెకు ఇచ్చి ఏటా రూ.లక్షల్లో ఆర్జిస్తున్నా.. వ్యాపార రుసుము చెల్లించడం లేదని బల్దియా సిబ్బంది స్పష్టం చేశారు. ఓ కుల సంఘానికి సంబంధించిన స్థలంలో ఈ కల్యాణ మండపాన్ని నిర్మించారు. దీనికి సంబంధించి ఏటా ఆస్తి పన్ను రూ.17,608 చెల్లిస్తున్నారు. కానీ ఈ మండపానికి వ్యాపార రుసుము చెల్లించడం లేదు. జిల్లా కేంద్రంలో తోపుడు బండిపై వ్యాపారం చేసే నిరుపేదలు సైతం ప్రతిరోజూ బల్దియాకు తైబజారు పేరిట రూ.10 చెల్లిస్తున్నారు. కానీ కొన్ని కల్యాణమండపాల వారు మాత్రం నయా పైసా చెల్లించకుండా యథేచ్ఛగా వ్యాపారం చేస్తున్నారు. ఆయా సంఘాలకు చెందిన కల్యాణ మండపాలను అద్దెకు ఇచ్చి ఏటా రూ.లక్షల్లో ఆర్జిస్తున్నారు. సామాన్యులు ట్రేడ్ అనుమతులు తీసుకోకుంటే ఒత్తిడి చేసే బల్దియా అధికారులు వారి జోలికి వెళ్లడంలేదు. ఉద్యోగ, కుల సంఘాల వారు సమావేశాలు నిర్వహించుకునేందుకు, వారి సాధకబాధకాలు చర్చించుకునేందుకు అవసరమైన సంఘ భవనాల కోసం ప్రభుత్వం స్థలాలు కేటాయిస్తుందన్న విషయం తెలిసిందే. ఆదిలాబాద్ పట్టణంలో ఆయా సంఘాలకు చెందిన స్థలాలు ప్రస్తుతం రూ.వందల కోట్ల విలువ చేస్తాయి. అయితే వాటి యాజమాన్యాలు సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసుకునేందుకు ఆ స్థలాలను వ్యాపారపరంగా వినియోగిస్తున్నాయి. అనుమతి లేకున్నా కల్యాణ మండపాలను నిర్మించి శుభకార్యాల నిమిత్తం అద్దెకు ఇస్తున్నారు. కొన్ని సంఘాల వారు ఇతరులతో ఏటా కొంత మొత్తానికి ఒప్పందం చేసుకుని లీజుకు ఇచ్చేశారు. ఫంక్షన్ హాలును బట్టి రూ.30 వేల నుంచి రూ.50 వేల వరకు ప్రజల నుంచి వసూలు చేస్తున్నారు. ఇలా ఏటా దాదాపు రూ.20 లక్షలకు పైనే ఆర్జిస్తుండటం గమనార్హం. బల్దియా పరిధిలో ఆస్తులున్న వారు తప్పకుండా ఏటా ఆస్తి పన్ను చెల్లించాల్సి ఉంటుంది. అయితే ఉద్యోగ సంఘాలకు సంబంధించిన భవనాలకు మాత్రం ఆస్తి పన్ను నుంచి మినహాయింపును ఇస్తూ గతంలో ప్రభుత్వం జీఓ జారీ చేసింది. ఇదే సాకుతో వారు కల్యాణ మండపాలను ఏర్పాటు చేసుకుని వ్యాపారాలు చేస్తున్నా.. రుసుములు సైతం చెల్లించడం లేదని బల్దియా వర్గాలు పేర్కొంటున్నాయి. దీంతో ఏటా బల్దియా ఆదాయానికి గండి పడుతోంది. కుల సంఘాలకు చెందిన ఫంక్షన్ హాళ్లకు ఈ రెండింటికీ మినహాయింపు లేదు. వారు ఆస్తి పన్ను, వ్యాపారరుసుము చెల్లించాల్సి ఉంటుంది. తాజాగా బల్దియాలో కొత్త వ్యాపారరుసుము విధానాన్ని అమలు చేస్తుండడంతో.. ఈ విషయం చర్చనీయాంశంగా మారింది. కల్యాణ మండపాల విస్తీర్ణాన్ని బట్టి రుసుము మహా అయితే రూ.50 వేల వరకు రావొచ్చు. రూ.లక్షల్లో ఆదాయం వస్తున్నా సదరు వర్గాలు వ్యాపార అనుమతులు తీసుకోకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

# గుట్టల్లో అడ్డు అదుపు లేకుండా మట్టి తవ్వకాలు?



గద్వాల : జోగులాంబ గద్వాల జిల్లాలో మట్టి తవ్వకాలు ఆగడం లేదు. ప్రభుత్వ భూములు, హ్యాండ్లూమ్ పార్క్ స్థలాలు, గుట్టల్లో అడ్డు అదుపు లేకుండా మట్టి తవ్వకాలు జరిపి కోట్ల రూపాయలకు పడగలెత్తుతున్నారు.చివరకు ప్రైవేటు ప్లాట్లు, రిజర్వాయర్లు, చెరువులను కూడా వదలడం లేదు. అడ్డుకోవాల్సిన పోలీస్, మైనింగ్ ఆఫీసర్లు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. గద్వాల మండలంలోని అనంతపురం గ్రామ సమీపంలో సర్వే నంబర్ 368 లో 100 ఎకరాల సర్కారు భూమి ఉంది. అందులో 50 ఎకరాల స్థలాన్ని హ్యాండ్లూమ్ పార్క్ కు కేటాయించారు. ఇక్కడ గుట్టుచప్పుడు కాకుండా రాత్రివేళ మట్టి తవ్వకాలు జరుపుతున్నారు. ఖాళీగా ఉన్న మిగతా 50 ఎకరాల పొలంలోనూ తవ్వకాలు సాగిస్తున్నారు. గద్వాల టౌన్ కు సమీపంలోని శెట్టి ఆత్మకూరు వద్ద రాత్రి, పగలు తేడా లేకుండా తవ్వకాలు జరిపి గుట్టలను కరగదీస్తున్నారు.అనంతపురం, వీరాపురం గ్రామ శివారులోని ప్రభుత్వ భూముల్లో దర్జాగా తవ్వకాలు జరుగుతున్నాయి. చెంగంపల్లి, ములకలపల్లె శివారులోని అసైన్డ్ భూముల్లో మట్టిని తవ్వి గద్వాల టౌన్ కు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. గట్టు మండలం ముచ్చోనిపల్లి రిజర్వాయర్ లో రెండు రోజుల నుంచి రాత్రివేళలో జేసీబీలు, టిప్పర్ల ద్వారా అక్రమంగా మట్టి తవ్వకాలు జరుపుతున్నారు. ఈ విషయాన్ని గ్రామస్తులు పసిగట్టి టిప్పర్లను అడ్డుకొని, పోలీసులకు కంప్లైంట్ చేశారు. చిన్నోనిపల్లి రిజర్వాయర్ నుంచి మట్టిని ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని నిర్వాసిత రైతులు ఆరోపిస్తున్నారు. గద్వాల టౌన్ సమీపంలో ప్రైవేట్ వ్యక్తుల ప్లాట్లలోనూ కొన్ని నెలల కింద తవ్వకాలు జరిపి మట్టిని అమ్ముకున్నారు. దీనిపై లబ్ధిదారులు అప్పట్లో ధర్నాలు, నిరసనలు వ్యక్తం చేశారు. కానీ వారిని ఎలాంటి న్యాయం జరగలేదు. వెంచర్లకు, ఇంటి నిర్మాణాలకు మట్టి అవసరం చాలా ఉంటుంది. దీంతో మట్టికి ఫుల్ డిమాండ్ ఉండటంతో అధికార పార్టీ లీడర్లే మాఫియాగా మారి తవ్వకాలు జరుపుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. భూమి కొని, పర్మిషన్ తీసుకొని మట్టి తోడి.. అమ్మితే తక్కువ లాభాలు వస్తాయి. అదే ఇల్లీగల్ గా సర్కార్ భూములు, హ్యాండ్లూమ్ పార్క్ లో తవ్వి, అమ్మితే పెద్ద ఎత్తున లాభాలు వస్తాయని ఆశించి.. ఆఫీసర్లను మేనేజ్ చేసి ఇష్టానుసారంగా తవ్వకాలు జరుపుతున్నారు. ఒక టిప్పర్ మట్టి రేటు ఆరు వేల నుంచి ఎనిమిది వేల వరకు పలుకుతోంది. దీంతో కోట్లల్లో ఆర్జిస్తున్నారు.

హ్యాండ్లూమ్ పార్క్ నుంచి ఇటిక్యాల మండలానికి చెందిన ఒక వెంచర్ కి తరలించి పెద్ద ఎత్తున డబ్బు దండుకున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. మట్టి మాఫియా అక్రమ తవ్వకాలతో హ్యాండ్లూమ్ స్థలం అన్యాక్రాంతం అవుతోంది. కలెక్టర్ స్పందించి పార్క్ స్థలాన్ని కాపాడాలి. ఆఫీసర్లు చర్యలు తీసుకోకపోతే అక్కడ గుంతలు తప్ప ఏమీ ఉండదు. ఇప్పటికే చాలా నష్టం జరిగింది.

# బృహత్ ప్రణాళిక ముసాయిదాపై ఆందోళన..



నిర్మల్ :ఇప్పటికీ 30 ఏళ్లు దాటింది. నిబంధనల ప్రకారం 15 ఏళ్లకోసారి మాస్టర్‌ప్లాన్ రివైజ్డ్ చేయాల్సి ఉన్నా.. ఈ విధానం అమలు కాలేదు. పాదతే అమలు అవుతోంది."ప్రస్తుతం జిల్లా కేంద్రమైన నిర్మల్ పట్టణ మాస్టర్‌ప్లాన్ ముసాయిదాపై చర్చ జరగుతోంది. ముసాయిదాలో ప్రతిపాదించిన జోన్లపై కొంతమంది రైతులు, ప్రజల నుంచి నిరసన వ్యక్తమవుతోంది. ఇప్పటికే దాదాపు వందకుపైగా అభ్యంతరాలు వచ్చాయి. వీటిన్నంటికీ పరిగణలోకి తీసుకుంటామని 'పుర' పాలకులు, అధికారులు స్పష్టం చేస్తున్నా.. వారిలో అయోమయం నెలకొంది. కామారెడ్డి, జగిత్యాల పట్టణాల కొత్త మాస్టర్‌ప్లాన్ ముసాయిదా అంశం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. పట్టణంలోని మంజులాపూర్ శివారు ప్రాంతంతోపాటు కంచెరోని చెరువు కింద భూములను పరిశ్రమల జోన్‌గా ప్రతిపాదించారు. ప్రధాన రహదారికి దూరంలో ఉన్న ఈ భూములను పరిశ్రమల జోన్ ఎలా పెడతారంటూ రైతులు వ్యతిరేకించడంతోపాటు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. వీటి మార్పు చేయిస్తామని 'పుర' పాలకులు, అధికారులు హామీ ఇచ్చారు. పబ్లిక్ అండ్ సెమీ పబ్లిక్ జోన్ : జిల్లా కేంద్రం శివారు ప్రాంతమై బంగల్‌పేట్ సమీపంలో ప్రతిపాదించారు. నిబంధనల ప్రకారం నివాస, వాణిజ్య భవనాలు, లేఅవుట్లకు అనుమతి ఇవ్వరు. కేవలం ప్రభుత్వ కార్యాలయాలకు మాత్రమే ఉంటుంది. వాస్తవానికి బంగల్‌పేట్ సమీపంలో ఇళ్లు ఉన్నాయి. దీనికి కొద్ది దూరంలోనే నూతన కలెక్టరేట్ నిర్మాణం జరుగుతోంది. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ ప్రాంతంలో ప్లాట్లు కొనుగోలు చేసిన వారంతా ఆందోళన చెందుతున్నారు. సిద్ధాపూర్ ప్రాంతంలో సర్వే నెంబర్లు 131 నుంచి 139 వరకు, 146, 171, 172, 173, 225, 229లను ఇందులో చేర్చారు. ఈ భూముల్లో ప్లాట్లు కొనుగోలు చేసిన ప్రజలు అయోమయంలో పడ్డారు. ఈ సర్వే నంబర్లను మాస్టర్‌ప్లాన్ నుంచి తొలగించి రెసిడెన్షియల్ జోన్‌గా చేయాలని అధికారులకు దరఖాస్తులు ఇచ్చారు. బంగల్‌పేట్ చెరువు సమీపంలో ప్రతిపాదించారు. ఈ జోన్ పరిధిలో భవన నిర్మాణాలకు అనుమతులు ఇవ్వరు. గ్రీన్ జోన్‌గా చేస్తే ఇబ్బందులు ఎదురవుతాయని ఆ ప్రాంత రైతులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీన్ని తొలగించాలని డిమాండ్ చేస్తూ దరఖాస్తులు అందజేశారు.పట్టణంలోని బంగల్‌పేట్ చెరువు కట్ట కిందిభాగం నుంచి వ్యవసాయ భూముల మీదుగా విశ్వనాథ్‌పేట్‌లోని పాత జాతీయ రహదారి–7 వరకు వంద అడుగుల రోడ్డును మాస్టర్‌ప్లాన్ ముసాయిదాలో ప్రతిపాదించడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ బంగల్‌పేట్ చెరువు కట్ట మీదుగా విశ్వనాథ్‌పేట్ వరకు ఓ రోడ్డు ఉన్నా.. దానిని వెడల్పు చేయకుండా ప్రతిపాదించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు. గతంలో పట్టణ సమీపంలోని సోఫినగర్, వెంకటాపూర్ శివారు ప్రాంతాలు పరిశ్రమల జోన్ పరిధిలో ఉండటంతో అక్కడ ఇళ్లు, భవన నిర్మాణాలకు అనుమతులు ఇవ్వలేదు. స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కొత్త మాస్టర్‌ప్లాన్‌లో రెసిడెన్షియల్ జోన్‌గా మార్చాలని కోరుతున్నారు.

# అంగనవాడీలో నాణ్యతతో కూడిన సేవలందించాలి



ఖమ్మం :అంగనవాడీ కేంద్రాలకు వచ్చే లబ్ధిదారులకు నాణ్యతతో కూడిన సేవలందించాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా సమీక్ష సమావేశంలో ఆర్జేడీ ఝాన్సీ లక్ష్మీబాయి అన్నారు.నగరంలోని డీపీఆర్సీ భవనంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా సంక్షేమ అధికారులు, సీడీపీవోలు, సూపర్‌వైజర్లు, సఖీ, ఐసీపీఎస్, మినిస్ట్రీయల్ స్టాఫ్ సిబ్బందితో మహిళా శిశు సంక్షేమ శాఖ వరంగల్ రీజినల్ జాయింట్ డైరెక్టర్ ఝాన్సీ లక్ష్మీబాయి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆర్జేడీ మాట్లాడుతూ మారుతున్న కాలానుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకొని క్షేత్రస్థాయిలో అంగనవాడీ సేవలు లబ్ధిదారులకు చేరే విధంగా సిబ్బంది కృషి చేయాలన్నారు. అంగనవాడీ కేంద్రాల్లో లబ్ధిదారుల వివరాలు విధిగా నమోదు చేస్తూ పెరుగుదల పర్యవేక్షణ, వెయ్యి రోజుల తల్లీబిడ్డల పర్యవేక్షణపై ప్రత్యేక దృష్టి సారించి ఆరోగ్య తెలంగాణ నిర్మాణంలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ సిబ్బంది భాగస్వాములు కావాలని అధికారులకు సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల ద్వారా మంజూరైన అంగనవాడీ భవన నిర్మాణాలు త్వరగా పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకుంటూ, క్షేత్రస్థాయిలో అంగనవాడీ టీచర్లు పూర్వ ప్రాథమిక విద్య, ఆరోగ్యలక్ష్మి అంగనవాడీ కేంద్రాల్లో పెరటి తోటల పెంపకాలపై శ్రద్ధ చూపించాలని పేర్కొన్నారు. అంగనవాడీ క్షేత్రస్థాయి పర్యవేక్షకుడు (సూపర్‌వైజర్లు) తమ సర్వీస్ రిజిస్టర్లు అప్డేట్ చేసుకోవాలని, సూపర్‌వైజర్లు క్షేత్రస్థాయి పర్యటనలో అంగనవాడీ కేంద్రాల్లో ఆహారనిల్వలపై ఎప్పటికప్పుడు జిల్లా అధికారులకు తెలియజేస్తూ పౌష్టికాహారంలో ఇబ్బందులు రాకుండా చూసుకుంటూ నాణ్యమైన సవలు అందించాలని, అంగనవాడీ కేంద్రాల్లో అందిస్తున్న సేవలకొరకు వినియోగిస్తున్న న్యూట్రిషన్ హెల్త్ ట్రాకింగ్ సిస్టం పోషణ ట్రాకర్ అప్లికేషన్లపై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో ఖమ్మం జిల్లా సంక్షేమ అధికారిణి సీహెచ్ సంధ్యారాణి, భద్రాద్రి జిల్లా సంక్షేమ అధికారిణి లెనినా, ఉమ్మడి జిల్లా సీడీపీవోలు, ఏసీడీపీవో, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

# అక్రమాలు అనేకం.. కూల్చివేతలు స్వల్పం



మంచిర్యాల:మంచిర్యాల జిల్లాలో లే అవుట్ లేకుండా అనేక వెంచర్లు వెలుస్తున్నాయి. పురపాలక చట్టం 2019లోని 172 (16) ప్రకారం ఇలాంటి కొత్త ప్లాట్లకు రిజిస్ట్రేషన్ చేయరాదు. ఈ చట్టంలోని నిబంధనలు అడ్డు వస్తుండటంతో అక్రమార్కులు కొత్తదార్లు వెదుకుతున్నారు. ముందుగా రెండు, మూడు గుంటల వ్యవసాయ భూమి కింద వెంచర్లను విడగొట్టి ముందుగా ధరణి పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేస్తున్నారు. ఆ తర్వాత నాలా కింద మార్పు చేసుకుని, మరోసారి రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లి కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకుని టీఎస్ బీపాస్ పోర్టల్ నుంచి అనుమతి కోరుతున్నారు. ఈ తరహాలో మంచిర్యాల, నస్పూర్, క్యాతన్‌పల్లి, బెల్లంపల్లి పురపాలికల పరిధిలోని శివారు గ్రామాల్లో అక్రమ లే అవుట్లు ఏర్పాటవుతున్నాయి. వీటిపై ఫిర్యాదులు వెల్లువెత్తడంతో ఆయా పురపాలక సంఘాల కమిషనర్లు కొత్తప్లాట్లకు రిజిస్ట్రేషన్ చేయరాదంటూ మంచిర్యాల సబ్ రిజిస్ట్రార్‌కు లేఖలు రాశారు. దీంతో నాలుగైదు రోజుల కింద నుంచి కొత్త రిజిస్ట్రేషన్లు నిలిచి పోయాయి. . నస్పూర్ పట్టణంలో జిల్లా పాలనాధికారి కార్యాలయం నిర్మిస్తుండగా, జిల్లా కోర్టు తదితర ఇతర ముఖ్యమైన భవనాలు ఇక్కడే ఏర్పాటు చేయనున్నారు. మంచిర్యాల పట్టణశివారు ప్రాంతాల్లో ఖాళీ స్థలాలకు కొరత ఉండటంతో, స్థిరాస్తి వ్యాపారుల కన్ను ప్రధానంగా నస్పూర్‌పైనే ఉంది. నెల, రెండు నెలల వ్యవధిలోనే దాదాపు పదికిపైగా అక్రమ వెంచర్లు వెలిశాయి. అనుమతులు లేకుండా వెలిసే ఈ వెంచర్లలో స్థలాలు కొనుగోలు చేస్తే, కొనుగోలుదారులు నష్టపోవాల్సి ఉంటుంది. అయినా అక్రమార్కులు తమ దందాను కొనసాగిస్తున్నారు. అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయి. పురపాలికలోని ఒక సర్వే నంబరులో గృహ నిర్మాణం అనుమతి కోసం టీఎస్ బీపాస్‌లో అర్హుడైన ఒక మాజీ కార్మికుడు దరఖాస్తు చేసుకున్నారు. అభ్యంతరాలు లేకున్నా.. మున్సిపల్ అధికారి ఒకరు సర్వే నంబరుపై కోర్టు కేసు ఉందని తాత్సారం చేశారు. వాస్తవానికి ఆ సర్వే నంబరులోని మొత్తం భూమిలో 1.27 ఎకరాల భూమితోపాటు, మరో ప్లాటుపై కేసు ఉంది. దీన్ని సాకుగా చూపి ఆ అధికారి మామూలు స్వీకరించాకగానీ అనుమతి ఇవ్వలేదు. అనుమతులు ఇవ్వాల్సిన వాటికి ఇవ్వని అధికారులు, అక్రమ నిర్మాణాలను ఎలా వదిలేస్తున్నారో చెప్పడానికి పై ఉదాహరణ ఒక్కటి చాలు.

# గుండెపోటు రాకుండా ఉండాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి..?

ప్రస్తుతం వయసుతో సంబంధం లేకుండా గుండెపోటు వస్తున్నది. చిన్నవయసు వారిలోనూ గుండెపోటు రావడం కలవరానికి గురిచేస్తున్నది. మన జీవనశైలి, మన ఆహారం అలవాట్లే గుండె పనితీరుపై ప్రభావం చూపుతుందని తెలిసినా మనం వాటిని వదిలించుకోవడం లేదు. సరికదా ప్రమాదకరంగా మారగానే అప్పుడే అలవాట్లు మార్చుకుని ఉంటే బాగుండేది అంటూ సలహాలు ఇస్తుంటాం. ఇది సర్వసాధారణంగా తయారైంది. అలాకాకుండా గుండెపోటు ఎందుకు వస్తుంది..? రాకుండా ఉండాలంటే ఏంచేయాలి..? కారకాలను ఏవిధంగా దూరం చేయాలి..? అనే విషయాలపై ప్రతీ ఒక్కరు దృష్టిసారించాలి. గుండె పోటు వచ్చేటప్పుడు సంకేతాలుగా తొలుత అరగంట లేదా అంతకంటే ముందు ఛాతీలో నొప్పి ప్రారంభమవుతుంది. ఎడమ చేతిలోనూ నొప్పి వస్తుంది. ఆ వెంటనే విపరీతంగా చెమటలు కనపిస్తాయి. వీటిని మనం వెంటనే గుర్తించకపోతే అది మనల్ని ప్రమాదంలోకి నెట్టేసే అవకాశం ఉంటుంది. మహిళల్లో కంటే పురుషుల్లోనే గుండెపోటు ఎక్కువగా సంభవిస్తుంది. దీనికి ప్రధాన కారణంగా మగవారిలో ఉండే అలవాట్లు, జీవనశైలి. వీటిపై దృష్టి పెట్టి ఆహార విహారాల్లో మార్పులు చేసుకోవడం ద్వారా గుండెపోటు ప్రమాదాన్ని నివారించుకోవచ్చు అని వైద్య నిపుణులు సెలవిస్తున్నారు. సిగరెట్ స్మోకింగ్ అలవాటు ఇటీవల ఎక్కువైంది. ఫ్యాషన్‌గా యువకులు సిగరెట్ స్మోకింగ్ చేస్తూ తమ ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టేసుకుంటున్నారు. సిగరెట్‌లో ఉండే రసాయనాలు రక్తాన్ని చిక్కగా చేస్తాయి. అలా చిక్కగా మారడం వలన సిరలు, ధమనుల లోపలి గోడల్లో గడ్డలను ఏర్పడుతాయి. ఇలా గడ్డలు సిరలు, ధమనుల్లో గడ్డ కట్టి రక్తప్రవాహాన్ని అడ్డుకోవడం వలన గుండెపోటు ప్రమాదం పెరుగుతుంది. ఇది ఆకస్మిక మరణానికి కూడా దారి తీస్తుందని గుర్తించాలి. సిగరెట్ స్మోకింగ్ అలవాటును మానుకోవడం ద్వారా గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. అధిక రక్తపోటు స్థాయిలను అదుపులో పెట్టుకోవడంపై ప్రతీ ఒక్కరూ దృష్టిపెట్టాలి. ఇది గుండెకు ఎంతో ప్రయోజనకారి అని గుర్తించాలి. అధిక రక్తపోటు వచ్చినప్పుడు ధమనులు సాగేలా అవుతాయి. ఇలా ధమనులు సాగడం వల్ల గుండెకు ఆక్సిజన్, రక్తం ప్రవాహాన్ని తగ్గిస్తుంది. ఫలితంగా గుండెపోటుకు దారితీస్తుంది. అందుకని అధిక రక్తపోటు లేకుండా జాగ్రత్తపడాలి. రక్తపోటును తగ్గేందుకు సాయపడే ఆహారాలను నిత్యం తింటూ ఉండాలి. శరీరంలో కొలెస్ట్రాల్ ఉండాలి. కానీ చెడు కొలెస్ట్రాల్ ఉండటం వలన గుండె ఆరోగ్య సమస్యలు వస్తుంటాయి. ఒక వ్యక్తి శరీరంలో పేరుకుపోయే చెడు కొలెస్ట్రాల్ ఆ వ్యక్తిలో గుండె జబ్బుల ప్రమాదాన్ని రెట్టింపు చేస్తుంది. అధిక కొలెస్ట్రాల్ ధమనల గోడల్లో పేరుకుపోయి రక్త ప్రవాహం సాఫీగా జరగకుండా అడ్డుకుంటుంది. ఫలితంగా గుండెకు రక్తం సరఫరా తగ్గిపోయి ఆక్సిజన్ సరిగా అందక గుండెపోటు వచ్చే అవకాశాలుంటాయి. అందుకని మనం నిత్యం తీసుకునే ఆహారాల ద్వారా మంచి కొలెస్ట్రాల్ మాత్రమే శరీరానికి అందేలా చూసుకోవాలి.

శరీరంలో అధిక చక్కెరల మోతాదులు కూడా గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతుంది.శరీరం అధిక బరువు కారణంగా ధమనుల్లో కొవ్వు ప్రదార్థాలు పేరుకుపోయేందుకు దారితీస్తుంది. గుండెకు రక్తాన్ని సరఫరా చేసే ధమనులు దెబ్బతిన్నట్లయితే అది గుండెపోటుకు దారితీయవచ్చు. అందుకని శరీరం అధిక బరువును లేదా ఊబకాయాన్ని నివారించుకునేలా చూసుకోవాలి. అధిక బరువును అధిగమించే ఆహారాలను తీసుకుంటూ రక్తంలోకి అధిక మొత్తంలో చక్కెరలు రక్తనాళాలు, నరాలను దెబ్బతీస్తాయి. గుండెకు రక్తం సరఫరా కాకుండా అడ్డుకోవడమే కాకుండా ఆక్సిజన్, పోషకాలను సరఫరా చేయకుండా అడ్డుకుంటుంది.

# భారత ప్లేయర్లపై కన్నేసిన జట్లు



మహిళల ప్రీమియర్ లీగ్ 2024 కోసం వేలం శుక్రవారం ముంబైలో జరగనుంది. ఇందులో ఐదు జట్లు మొత్తం రూ.17.65 కోట్లతో కొనుగోలు చేయనున్నాయి. ఈ జట్లు గరిష్టంగా 30 మంది ఆటగాళ్లను కొనుగోలు చేయవచ్చు. ఇందులో 9 మంది విదేశీ ఆటగాళ్లను తీసుకోవాల్సి ఉంటుంది. వేలానికి ముందు, జట్లు చాలా మంది ఆటగాళ్లను విడుదల చేశాయి. ఈ జాబితాలో మాన్సీ జోషి, దేవికా వైద్య కూడా ఉన్నారు. అయితే, వీరు వేలంలో భారీ మొత్తం పొందవచ్చని తెలుస్తోంది. అనుభవజ్ఞురాలైన భారత క్రీడాకారిణి మాన్సీ పలు సందర్భాల్లో అద్భుత ప్రదర్శన కనబరిచింది. గత సీజన్‌లో ఆమె గుజరాత్ జెయింట్స్ తరపున ఆడింది. అయితే, ఇప్పుడు ఆమె విడుదలైంది. అంతర్జాతీయ టీ20లో మాన్సీ 3 వికెట్లు పడగొట్టింది. వన్డేల్లో 16 వికెట్లు పడగొట్టింది. వేలంలో మాన్సీపై భారీ పందెం వేయవచ్చు. మాన్సీ అనుభవం టోర్నీలో జట్టుకు ఉపయోగపడుతుంది. దేవిక వైద్య యూపీ వారియర్స్ ప్లేయర్. అయితే, యూపీ ఇప్పుడు ఆమెను విడుదల చేసింది. దేవిక బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్‌లోనూ నిష్ణాతురాలిగా పేరుగాంచింది. ఆమె ఆల్ రౌండర్ ఆటగాడు. దేవిక ఇప్పటివరకు ఆడిన 17 టీ20 మ్యాచ్‌ల్లో 10 వికెట్లతో పాటు 90 పరుగులు చేసింది. వన్డేల్లో 12 వికెట్లు పడగొట్టిన ఆమె 179 పరుగులు కూడా చేసింది. ఆస్ట్రేలియన్ ప్లేయర్ మేగాన్ షట్ ఇప్పటివరకు కెరీర్‌లో దూసుకపోయింది. ఆమె గత సీజన్‌లో RCB తరపున ఆడింది. అయితే ఈసారి RCB ఆమె విడుదల అయింది. మేగాన్ షట్‌పై వేలంలో జట్లు పెద్ద బిడ్‌లు వేయవచ్చు. ఇప్పటి వరకు ఆమె కెరీర్‌ను పరిశీలిస్తే, అది ఎఫెక్టివ్‌గా ఉంది. షట్ 85 వన్డేల్లో 115 వికెట్లు తీసింది. 102 టీ20 మ్యాచుల్లో 130 వికెట్లు పడగొట్టింది. టెస్టు మ్యాచ్‌లు కూడా ఆడింది. మేగన్ 9 టెస్టు వికెట్లు కూడా తీసింది.

# ఐసీసీ అవార్డు రేసులో టీమిండియా స్టార్ ప్లేయర్



వన్డే ప్రపంచకప్ ముగిసిపోయింది. అక్టోబర్ 5న ప్రారంభమైన ఈ మెగా క్రికెట్ టోర్నీ నవంబర్ 19న ముగిసింది. ఆస్ట్రేలియా ఆరోసారి విశ్వ విజేతగా నిలిచింది. నవంబర్ అంతటా క్రికెట్ అభిమానులకు మంచి వినోదాన్ని అందించింది వన్డే ప్రపంచ కప్. ఈ నేపథ్యంలో నవంబర్ నెలకు సంబంధించి ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డు నామినేషన్స్‌ను ప్రకటించింది. మొత్తం ముగ్గురు ఆటగాళ్లను ఈ పురస్కారానికి నామినేట్ చేసింది. ఇందులో ఆస్ట్రేలియాకు చెందిన ఇద్దరు ఆటగాళ్ల పేర్లతో పాటు టీమిండియా ఆటగాడి పేరు కూడా చేర్చారు. భారత ఆటగాడు మహ్మద్ షమీతో పాటు ఆస్ట్రేలియాకు చెందిన ట్రావిస్ హెడ్, గ్లెన్ మాక్స్‌వెల్ కూడా ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ద మంత్ రేసులో నిలిచారు. ప్రపంచకప్ సెమీఫైనల్స్, ఫైనల్స్‌లో అద్భుత ప్రదర్శన చేసిన ట్రావిస్ హెడ్.. తన జట్టును ప్రపంచ ఛాంపియన్‌గా మార్చడంలో కీలక పాత్ర పోషించాడు. వరల్డ్ కప్ సెమీ-ఫైనల్స్, ఫైనల్‌లో అత్యుత్తమ ప్రదర్శన చేసినందుకు హెడ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును కూడా గెలుచుకున్నాడు. సెమీ-ఫైనల్‌లో హెన్రిక్ క్లాసెన్, మార్కో జాన్సన్‌ల వికెట్లు పడగొట్టడంతో పాటు 48 పరుగుల వద్ద 62 పరుగులు చేసి ఆసీస్‌ను గెలిపించాడు. ఇక టీమిండియాతో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో 120 బంతుల్లో 137 పరుగులు చేసి ఆస్ట్రేలియాను విశ్వ విజేతగా నిలిపాడు. 241 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో 47 పరుగులకే మూడు వికెట్లు కోల్పోవడంతో ఆస్ట్రేలియా ఇన్నింగ్స్ తడబడింది. అయితే హెడ్ 15 ఫోర్లు, నాలుగు సిక్సర్లు బాది జట్టును చాంపియన్‌గా నిలిపాడు. ఇక ఐసీసీ నామినేట్ చేసిన రెండో ఆటగాడు ఆసీస్ స్టార్ ఆల్ రౌండర్ గ్లెన్ మాక్స్‌వెల్. ప్రపంచకప్‌లో ఆఫ్ఘాన్‌తో జరిగిన మ్యాచ్‌లో కేవలం 128 బంతుల్లో 21 ఫోర్లు, 10 సిక్సర్ల సాయంతో 201 పరుగులు చేసి జట్టును విజయతీరాలకు చేర్చాడు. ఇక భారత్‌తో జరిగిన రెండు టీ20ల సిరీస్‌లో అతను 207.14 స్ట్రైక్ రేట్‌తో 116 పరుగులు చేశాడు. భారత ఆటగాడు మహ్మద్ షమీని కూడా ఐసీసీ నామినేట్ చేసింది. ప్రపంచకప్‌లో మహమ్మద్ షమీ తన అద్భుతమైన ఫామ్‌ను కొనసాగించాడు.

2023 క్రికెట్ ప్రపంచ కప్‌లో, అతను కేవలం ఏడు ఇన్నింగ్స్‌లలో 24 వికెట్లు తీసి టోర్నమెంట్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. ముంబైలోని వాంఖడే స్టేడియంలో శ్రీలంకపై 18 పరుగులకే ఐదు వికెట్లు పడగొట్టాడు. మరి ఈ ముగ్గురిలో ఎవరు ఈ ఐసీసీ టైటిల్‌ను గెలుచుకుంటారో చూడాలి.

# ఒక్క బంతికి 7 పరుగులు

## వైరలవుతోన్న పాకిస్తాన్ చెత్త ఫీల్డింగ్..



పాకిస్తాన్ క్రికెట్ జట్టు వారి పేలవమైన ఫీల్డింగ్‌తో తరచుగా సోషల్ మీడియాలో వైరలవుతుంటారు. అయితే, తీరు మారని పాక్ ఆటగాళ్లు మరోసారి అలాంటి తప్పిదం చేశారు. దీంతో సోషల్ మీడియాలో తెగ వైరలవుతున్నారు. ఈ పేలవమైన ఫీల్డింగ్ కారణంగా పాకిస్తాన్ ఆటగాళ్లు ఒక బంతికి 7 పరుగులు సమర్పించుకోవాల్సి వచ్చింది. షాన్ మసూద్ సారథ్యంలోని పాకిస్థాన్ జట్టు టెస్టు సిరీస్ కోసం ఆస్ట్రేలియా పర్యటనలో ఉంది. ఆస్ట్రేలియాతో పాక్ జట్టు మూడు టెస్టు మ్యాచ్‌ల సిరీస్ ఆడనుంది. కానీ, అంతకు ముందు, మసూద్ నేతృత్వంలోని పాకిస్తాన్ జట్టు ప్రైమ్ మినిస్టర్స్ ఎలెవన్‌తో 4 రోజుల వార్మప్ మ్యాచ్ ఆడుతోంది. అందులో మూడు రోజులు పూర్తయ్యాయి. ఈ మ్యాచ్‌లో, పాక్ ఫీల్డర్లు తమ చెత్త ఫీల్డింగ్‌తో పెద్ద పొరపాటు చేశారు. దీని కారణంగా ఒక బంతికి 7 పరుగులు వచ్చాయి. ఈ బ్యాడ్ ఫీల్డింగ్ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆస్ట్రేలియన్ బ్యాట్స్‌మెన్ మాథ్యూ రెన్‌షా లాంగ్ ఆఫ్ దిశగా కొట్టిన బంతిని పాకిస్థాన్ స్పిన్నర్ అబ్రార్ అహ్మద్ బౌలింగ్ చేయడం వీడియోలో చూడవచ్చు. ఆ బంతికి రెన్షా మూడు పరుగులు పూర్తి చేసి తన యాభైని పూర్తి చేశాడు. పాక్ ఫీల్డర్ బౌండరీకి ??ముందు బంతిని ఆపి బౌలింగ్ వైపు విసిరాడు. కానీ, ఆ తర్వాత, బౌలింగ్ ఎండ్‌లో బంతిని పట్టుకున్న తర్వాత, బాబర్ ఆజం బంతిని కీపర్ వైపు బలంగా విసిరాడు. అక్కడ నుంచి బంతి నేరుగా బౌండరీ లైన్ వైపు వెళుతుంది. ఈ విధంగా ఒక బంతికి 7 పరుగులు చేస్తారు. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ 391 పరుగులు చేసి ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ప్రైమ్‌మినిస్టర్స్ ఎలెవన్ జట్టు మూడో రోజు ఆట ముగిసే సమయానికి 4 వికెట్లకు 367 పరుగులు చేసింది. దీంతో ప్రైమ్ మినిస్టర్ ఎలెవన్ 24 పరుగుల వెనుకంజలో ఉంది. ఆస్ట్రేలియా ఆటగాడు మాథ్యూ రెన్‌షా 136 పరుగుల వద్ద ఉన్నాడు. అతనితో పాటు బ్యూ వెబ్‌స్టర్ 21 పరుగులతో నాటౌట్‌గా వెనుదిరిగాడు.

# ఆర్సీబీ మాజీ కోచ్‌కు కీలక బాధ్యతలు



ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో ఇంతవరకూ ఒక్క ట్రోఫీ కూడా నెగ్గని టీమ్‌గా ఉన్న పంజాబ్ కింగ్స్ వచ్చే సీజన్‌కు గాను కీలక నిర్ణయం తీసుకుంది. టీమిండియా మాజీ క్రికెటర్, గత సీజన్ వరకూ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) హెడ్‌కోచ్‌గా వ్యవహరించిన సంజయ్ బంగర్‌ను తమ జట్టుకు హెడ్ ఆఫ్ క్రికెట్ డెవలప్‌మెంట్‌గా నియమించింది. బంగర్.. 2014 నుంచి 2016 వరకూ పంజాబ్‌కు హెడ్‌కోచ్‌గా సేవలందించిన విషయం తెలిసిందే. 2014 వరకూ పంజాబ్‌తో పాటు భారత జట్టుకు కూడా బ్యాటింగ్ కోచ్‌గా పనిచేసిన బంగర్.. ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌లో దారుణంగా ఓడిపోయాక బంగర్‌ను ఆ బాధ్యతల నుంచి తప్పించింది. 2021 సీజన్‌లో బంగర్ ఆర్సీబీకి బ్యాటింగ్ కన్సల్టెంట్‌గా బాధ్యతలు తీసుకున్నాడు.

ఆ తర్వాత ఏడాది ఏకంగా హెడ్‌కోచ్‌గా నియమితుడయ్యాడు. కానీ బంగర్ కూడా ఐపీఎల్‌లో ఆర్సీబీ రాతను మార్చలేదు. దీంతో కొద్దిరోజుల క్రితమే ఆర్సీబీ.. అతడిని హెడ్‌కోచ్‌గా తప్పించింది. పంజాబ్‌కు ప్రస్తుతం ట్రెవర్ బేలిస్ హెడ్‌కోచ్‌గా ఉన్నాడు. ట్రెవర్‌తో కలిసి బంగర్ పంజాబ్ కింగ్స్ క్రికెట్ అభివృద్ధికి కృషి చేయనున్నాడు. ఇప్పటివరకూ ఐపీఎల్‌లో ట్రోఫీ నెగ్గని పంజాబ్.. గత సీజన్‌లో కూడా ప్లేఆఫ్స్ చేరకుండానే నిష్క్రమించింది. కొద్దిరోజుల క్రితమే ముగిసిన ఐపీఎల్ రిటెన్షన్ ప్రక్రియ (2024)లో పంజాబ్ ఐదుగురు ప్లేయర్లను వేలానికి వదిలేసింది. ఇందులో స్టార్ ఆల్ రౌండర్ షారుక్ ఖాన్ కూడా ఉన్నాడు. పంజాబ్ ఖాతాలో ప్రస్తుతం రూ. 29.1 కోట్ల నగదు ఉంది.

# దక్షిణాఫ్రికాకు భారీ షాక్..



భారత్ వర్సెస్ దక్షిణాఫ్రికా మధ్య T20 సిరీస్ ప్రారంభం కావడానికి ముందు, ప్రోటీస్ జట్టుకు పెద్ద దెబ్బ తగిలింది. జట్టు ప్రధాన ఫాస్ట్ బౌలర్ లుంగి ఎన్గిడి సిరీస్ మొత్తానికి దూరమయ్యాడు. గాయం నుంచి పూర్తిగా కోలుకోలేక పోవడంతో లుంగీ ఎన్‌గిడిని ప్రోటీస్ జట్టు నుంచి తప్పించారు. అతని స్థానంలో బ్యూరాన్ హెండ్రిక్స్ జట్టులోకి వచ్చాడు. ఎడమ చీలమండ గాయం కారణంగా లుంగీ ఎన్‌గిడి టీ20 సిరీస్‌కు దూరమయ్యాడు. ఇప్పుడు భారత్‌తో జరిగే టెస్టు సిరీస్‌కి ముందు ఫిట్‌గా ఉండేందుకు ప్రయత్నిస్తాడనండంలో ఎలాంటి సందేహం లేదు. లుంగీ ఎన్‌గిడి నిష్క్రమణ తర్వాత దక్షిణాఫ్రికా జట్టులోకి వచ్చిన 33 ఏళ్ల బైరాన్ హెండ్రిక్స్ రెండేళ్లకు పైగా మళ్లీ అంతర్జాతీయ క్రికెట్‌లోకి రానున్నాడు.

అతను చివరిసారిగా జులై 2021లో ప్రోటీస్ జట్టుకు ఆడాడు. ఈ లెఫ్టార్మ్ ఫాస్ట్ బౌలర్ ఇప్పటివరకు ఒక టెస్టు, ఎనిమిది ODIలు, 19 T20 ఇంటర్నేషనల్ మ్యాచ్‌లు ఆడాడు. టీ20 ఇంటర్నేషనల్‌లో హెండ్రిక్స్ రికార్డు సగటు అంతగా బాగోలేదు. అతను 19 మ్యాచ్‌లలో 25 బౌలింగ్ సగటుతో 25 వికెట్లు తీశాడు. అయితే, ఈ కాలంలో అతను 9.19 ఎకానమీ రేటుతో పరుగులు కూడా ఇచ్చాడు. టీ20 సిరీస్‌లో ప్రోటీస్ బౌలింగ్ బలహీనంగా ఉండవచ్చు. భారత్‌తో జరిగే టీ20 సిరీస్‌లో దక్షిణాఫ్రికా తన అత్యంత ముఖ్యమైన బౌలర్ కగిసో రబడకు కూడా విశ్రాంతినిచ్చింది. ఇప్పుడు లుంగీ ఎన్‌గిడి అవుట్ అయిన తర్వాత, ప్రోటీస్ ఫాస్ట్ బౌలింగ్ అటాక్ కొద్దిగా బలహీనంగా కనిపిస్తుంది. ఇప్పుడు ఈ జట్టులో ఫాస్ట్ బౌలింగ్ బాధ్యత గెరాల్డ్ కోయెట్జీ, నాండ్రే బెర్గర్, ఒట్నియల్ బార్ట్‌మన్, లిజార్డ్ విలియమ్స్‌పై ఉంది. ఈ నలుగురు ఫాస్ట్ బౌలర్లకు అంతర్జాతీయ క్రికెట్‌లో అనుభవం తక్కువ. భారత్-దక్షిణాఫ్రికా జట్ల మధ్య డిసెంబర్ 10 నుంచి మూడు టీ20ల సిరీస్ ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్ దర్బన్‌లో జరగనుంది. ఆ తర్వాత డిసెంబర్ 12న గ్కెబెర్హాలో, డిసెంబర్ 14న జోహన్నెస్‌బర్గ్‌లో టీ20 మ్యాచ్‌లు జరగనున్నాయి. రెండు రోజుల తర్వాత, రెండు జట్ల మధ్య మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ జరగనుంది. ఇది డిసెంబర్ 17 నుంచి 21 వరకు కొనసాగుతుంది. డిసెంబర్ 26 నుంచి ఈ జట్లు రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో తలపడనున్నాయి.

# టీ10 క్రికెట్‌లో సరికొత్త చరిత్ర



బ్యాట్ ఆధిపత్యం ఎక్కువగా ఉండే పొట్టి క్రికెట్‌లో బ్యాటర్ల బాదుడుకు బంతి చిన్నబోవాల్సిందే. టీ20లలోనే బాదుడుకు రికార్డులు కనుమరుగవుతున్న క్రమంలో పుట్టుకొచ్చిన టీ10 ఫార్మాట్‌లో కూడా సరికొత్త రికార్డులు నమోదవుతున్నాయి. 60 బంతులు మాత్రమే ఉండే ఈ లీగ్‌లో బ్యాటర్ల బాదుడు మామూలుగా ఉండదు. తాజాగా ఓ క్రికెటర్.. 43 బంతుల్లోనే ఏకంగా డబుల్ సెంచరీ (193 నాటౌట్) చేసినంత పనిచేశాడు. ఇందులో 22 సిక్సర్లు, 14 బౌండరీలున్నాయి. అంటే 43 బంతుల్లో 36 సార్లు అతడు ఆడిన బంతి బౌండరీ లైన్ దాటింది.

ఈ వీరబాదుడు బాదిన బ్యాటర్ పేరు హమ్జా సలీమ్ దార్. యూరోపియన్ క్రికెట్ టీ10 లీగ్‌లో భాగంగా హమ్జా ఈ రికార్డు నమోదుచేశాడు. యూరోపియన్ క్రికెట్ టీ10 మ్యాచ్‌లో భాగంగా కాటలున్యా జాగ్వార్ వర్సెస్ సోహల్ హాస్పిటాలెట్ మధ్య జరిగిన మ్యాచ్‌లో హమ్జా ఈ రికార్డు నెలకొల్పాడు. తొలుత బ్యాటింగ్ చేసిన జాగ్వార్.. నిర్ణీత 10 ఓవర్లలో ఒక్క వికెట్ కూడా నష్టపోకుండా 257 పరుగులు చేసింది. హమ్జాతో పాటు మరో ఓపెనర్ యాసిర్ అలీ 19 బంతుల్లోనే 58 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. టీ10 క్రికెట్ చరిత్రలో ఇదే హయ్యస్ట్ స్కోరు కావడం గమనార్హం. అంతకుముందు టీ10లలో అత్యధిక స్కోరు 163గా ఉంది. హమ్జా చేసిన 193 పరుగులలో సిక్సర్ల ద్వారా 132 పరుగులు రాగా ఫోర్ల ద్వారా 56 (మొత్తంగా 188) పరుగులు వచ్చాయి. అంటే అతడు సింగిల్స్, డబుల్స్ ద్వారా చేసినవి 9 పరుగులు మాత్రమే. అనంతరం ఛేదనలో హాస్పిటాలెట్ 10 ఓవర్లు ఆడి 8 వికెట్లు కోల్పోయి 104 పరుగులు చేసింది. దీంతో జాగ్వార్.. 153 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది.

# ఆసియా కప్‌లో బోణి కొట్టిన భారత యువ జట్టు



అండర్-19 ఆసియా కప్‌లో భారత్ యువ జట్టు శుభారంభం చేసింది. యూఏఈ వేదికగా జరుగుతున్న ఈ మెగా క్రికెట్ టోర్నీ తొలి మ్యాచ్‌లో టీమిండియా 7 వికెట్ల తేడాతో ఆఫ్ఘనిస్థాన్‌పై విజయం సాధించింది. అఫ్ఘాన్ నిర్దేశించిన 174 పరుగుల లక్ష్యాన్ని టీమిండియా 37.3 ఓవర్లలో 3 వికెట్లు మాత్రమే కోల్పోయి ఛేదించింది. ఈ మ్యాచ్‌లో ఆల్‌రౌండ్ ప్రదర్శన చేసిన అర్షిన్ కులకర్ణీ ముందు బౌలింగ్‌లో (3/46), తర్వాత బ్యాటింగ్‌లో (70 నాటౌట్‌బీ 105 బంతుల్లో 4 ఫోర్లు) టీమ్‌ఇండియా విజయంలో కీలక పాత్ర పోషించాడు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో జరగనున్న అండర్-19 ప్రపంచకప్‌కు సన్నాహకంగా భావిస్తోన్న అండర్-19 ఆసియా కప్ శుక్రవారం (డిసెంబర్ 8) ప్రారంభమైంది.

దుబాయ్‌లోని ఐసీసీ అకాడమీలో జరిగిన తొలి మ్యాచ్‌లో ఆఫ్ఘనిస్థాన్‌తో టీమిండియా తలపడింది. ఉదయ్ సహారన్ సారథ్యంలోని భారత జట్టు ఆఫ్ఘనిస్థాన్‌ను 173 పరుగులకే ఆలౌట్ చేసింది. భారత్ తరపున రాజ్ లింబానీ, కులకర్ణి తలా 3 వికెట్లు తీశారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన టీమిండియా 32 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయింది. కెప్టెన్ సహారన్ కూడా ఎక్కువసేపు నిలవలేకపోయాడు. దీంతో 20వ ఓవర్లలో 76 పరుగులకే 3 కీలక వికెట్లు కోల్పోయింది టీమిండియా. ఇక్కడ నుంచి ఓపెనర్ అర్షిన్ కులకర్ణికి ముషీర్ ఖాన్ మద్దతు లభించింది. వీరిద్దరూ తర్వాతి 18 ఓవర్ల పాటు బ్యాటింగ్ చేసి టీమిండియాను గెలుపు తీరాలకు తీసుకెళ్లారు. అర్షిన్ 70 పరుగులు, ముషీర్ 48 పరుగులు చేసి నాటౌట్‌గా వెనుదిరిగారు. తద్వారా టీమ్ ఇండియా తన మొదటి మ్యాచ్‌లోనే బలమైన విజయాన్ని నమోదు చేసింది. ఈ మ్యాచ్‌కు ముందు ముషీర్ ఖాన్ గురించి చాలా చర్చ జరిగింది. భారత యువ క్రికెటర్ సర్ఫరాజ్ ఖాన్ తమ్ముడు కావడంతో అందరి చూపు ముంబైకి చెందిన ఈ ఆల్ రౌండర్ పై పడింది. సుమారు 9 సంవత్సరాల క్రితం, సర్ఫరాజ్ దుబాయ్‌లోనే అండర్-19 జట్టులో అరంగేట్రం చేశాడు. ఈసారి తన సోదరుడికి ఈ అవకాశం దక్కింది. ముషీర్ ఆల్ రౌండర్ ప్రతిభను చాటుతూ మొదట తన స్పిన్‌తో 7 ఓవర్లలో 27 పరుగులిచ్చి 1 వికెట్ తీశారు. ఆ తర్వాత 53 బంతుల్లో 48 పరుగులు చేసి జట్టును విజయతీరాలకు చేర్చాడు. ఇక మహారాష్ట్రలోని షోలాపూర్‌కు చెందిన డాక్టర్ దంపతుల కుమారుడు అర్షిన్ కూడా సత్తా చాటాడు. మొదట తన మీడియం పేస్‌తో 8 ఓవర్లలో 29 పరుగులిచ్చి 3 వికెట్లు పడగొట్టాడు. ఆపై 105 బంతుల్లో 70 పరుగులతో పోరాట ఇన్నింగ్స్ ఆడి జట్టును విజయతీరాలకు చేర్చాడు.

# భారత ప్లేయర్లపై కన్నేసిన జట్లు.. అత్యధిక ప్రైజ్ లిస్టులో ముగ్గురు

మహిళల ప్రీమియర్ లీగ్ 2024 కోసం వేలం శుక్రవారం ముంబైలో జరగనుంది. ఇందులో ఐదు జట్లు మొత్తం రూ.17.65 కోట్లతో కొనుగోలు చేయనున్నాయి. ఈ జట్లు గరిష్టంగా 30 మంది ఆటగాళ్లను కొనుగోలు చేయవచ్చు. ఇందులో 9 మంది విదేశీ ఆటగాళ్లను తీసుకోవాల్సి ఉంటుంది. వేలానికి ముందు, జట్లు చాలా మంది ఆటగాళ్లను విడుదల చేశాయి. ఈ జాబితాలో మాన్సీ జోషి, దేవికా వైద్య కూడా ఉన్నారు. అయితే, వీరు వేలంలో భారీ మొత్తం పొందవచ్చని తెలుస్తోంది.

**మాన్సీ జోషి..**

అనుభవజ్ఞురాలైన భారత క్రీడాకారిణి మాన్సీ పలు సందర్భాల్లో అద్భుత ప్రదర్శన కనబరిచింది. గత సీజన్‌లో ఆమె గుజరాత్ జెయింట్స్ తరపున ఆడింది. అయితే, ఇప్పుడు ఆమె విడుదలైంది. అంతర్జాతీయ టీ20లో మాన్సీ 3 వికెట్లు పడగొట్టింది. వన్డేల్లో 16 వికెట్లు పడగొట్టింది. వేలంలో మాన్సీపై భారీ పందెం వేయవచ్చు. మాన్సీ అనుభవం టోర్నీలో జట్టుకు ఉపయోగపడుతుంది.

**దేవికా వైద్య..**

దేవిక వైద్య యూపీ వారియర్స్ ప్లేయర్. అయితే, యూపీ ఇప్పుడు ఆమెను విడుదల చేసింది. దేవిక బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్‌లోనూ నిష్ణాతురాలిగా పేరుగాంచింది. ఆమె ఆల్ రౌండర్ ఆటగాడు. దేవిక ఇప్పటివరకు ఆడిన 17 టీ20 మ్యాచ్‌ల్లో 10 వికెట్లతో పాటు 90 పరుగులు చేసింది. వన్డేల్లో 12 వికెట్లు పడగొట్టిన ఆమె 179 పరుగులు కూడా చేసింది.

**మేగాన్ షట్..**

ఆస్ట్రేలియన్ ప్లేయర్ మేగాన్ షట్ ఇప్పటివరకు కెరీర్‌లో దూసుకపోయింది. ఆమె గత సీజన్‌లో RCB తరపున ఆడింది. అయితే ఈసారి RCB ఆమె విడుదల అయింది. మేగాన్ షట్‌పై వేలంలో జట్లు పెద్ద బిడ్‌లు వేయవచ్చు. ఇప్పటి వరకు ఆమె కెరీర్‌ను పరిశీలిస్తే, అది ఎఫెక్టివ్‌గా ఉంది. షట్ 85 వన్డేల్లో 115 వికెట్లు తీసింది. 102 టీ20 మ్యాచుల్లో 130 వికెట్లు పడగొట్టింది. అంతేకాదు టెస్టు మ్యాచ్‌లు కూడా ఆడింది. మేగన్ 9 టెస్టు వికెట్లు కూడా తీసింది.



Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**